VISALAANDHRA Phone No. 5201 ★★ Regd No. H. 205

ఉదయం

# విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

| | ఏజంటుద్వారా | | పోస్టుద్వారా |
|---|---|---|---|
| సంవత్సరానికి | 44-00 | .... | రు. 58-00 |
| 6 నెలలకు | 22-00 | .... | 29-00 |
| 3 నెలలకు | 11-25 | .... | 14-50 |
| నెలకు | 3-75 | .... | 5-00 |

సంపుటి 20 సంచిక 52 | విజయవాడ 30-5-1970 శనివారం | 6 పేజీలు 12 పై.

## అనంతపురం జిల్లాలో 192 పంచాయితీలకు ఏకగ్రీవ ఎన్నికలు

అనంతపురం, మే 29

అనంతపురం జిల్లాలోని 735 పంచాయితీలకు 192 పంచాయితీల్లో ఏకగ్రీవఎన్నికలు జరిగాయని అధికారవర్గాలు తెలిపాయి.

ఇక ఇప్పుడు 519 పంచాయితీలకు జూన్‌లో ఎన్నికలుజరుగుతాయి.

# సింహళ ప్రధానిగా శ్రీమతి సిరిమావో ప్రమాణ స్వీకారం

## శనివారం మంత్రివర్గ సభ్యుల పేర్లు ప్రకటన : జూన్ 7 న పార్లమెంటు సమావేశం

కొలంబో, మే 29

మొన్న జరిగిన సింహళ సార్వత్రిక ఎన్నికలలో అఖండ విజయం సాధించిన శ్రీ లంక ఫ్రీడం పార్టీ నాయకురాలు శ్రీమతి సిరిమావో బండారు నాయకే ఈరోజు దేశప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు.

53 ఏండ్ల శ్రీమతి సిరిమావో ఈ ఉత్తర ఖండిని అధిష్ఠించటం ఇది రెండవ సారి. 1960 - 65 మధ్య అమె సింహళ ప్రధానిగ పని చేశారు.

151 స్థానాలున్న సింహళ పార్లమెంటులో సిరిమావో నాయకత్వాన గల వామపక్ష ఐక్య సంఘం నకు 115 సీట్లు లభించాయి. శ్రీ లంక ఫ్రీడం పార్టీ, ట్రాట్స్కీ నకు సమసమాజపార్టీ, కమ్యూనిస్టుపార్టీతో ఈ సంఘంలో భాగస్వాములు.

శనివారం తన మంత్రివర్గ సభ్యులపేర్లు ప్రకటిస్తారని శ్రీమతి సిరిమావో చెప్పారు. వచ్చే నెల 7 వ తేదీన పార్లమెంటు సమావేశం ప్రారంభమవుతుంది.

### రాజధానిలో ఉత్సవాలు

స్వాతంత్ర్య ఎన్నికల్లో వామపక్ష ఐక్య సంఘం సాధించిన విజయాలకి విస్మయంగా నేడు సింహళం రాజధాని కొలంబోలో విజయోత్సవాలు జరిగాయి. ఎర్ర, నీలపురంగు జండాలను ధరించి అనేక మంది వజ్రాల బజారు వీధులలో ఊరేగింపు జరిగాయి.

ఎన్నికల సందర్భంగా ప్రదర్శనలపై విధించిన నిషేధాజ్ఞలను యూజీన్ జయసింహ రద్దుచేశారు.

ఇప్పుడు, రైతులు, యువకుల దృష్టి ప్రభుత్వ ఏర్పాటుపై జరిగింపు జరిగాయి. వామపక్ష ఐక్య సంఘపు జండాలను బేబూ గ్రామీణ ప్రాంతాలనుండి వేలాదిమంది రాజధాని చేరుకున్నారు.

ఎన్నికలలో వామపక్ష ఐక్యసంఘపు విజయాన్ని చూసి తమిళ మైనారిటీ ప్రజలు ఎక్కువ సంతోషంతో ఉన్నారు. ఎన్నికలలో దాదాపు 10 లక్షల మంది తమిళ వయస్కులు వామపక్ష పార్టీలకు గట్టి మద్దతు ఇచ్చారు.

18 సంవత్సరాల దాటినవారు సింహళం ఓటింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం వున్నది.

### జీవిత నిశేషాలు

గుండ్రటి ముఖం, ఒకింత పొట్టి రాయురాలు అయిన శ్రీమతి సిరిమావో వయస్సు 53 సంవత్సరాలు. సంపన్న కుటుంబంలో పుట్టిన సిరిమావో రోమన్ కాథలిక్ కాన్వెంట్‌లో విద్యాభ్యాసం చేశారు.

ఆక్స్‌ఫర్డు యూనివర్శిటీలో చదువుకు కాని నేడు మంత్రి అయిన సోలొమన్ బండారునాయకేతో

(మిగతా 2 వ పేజీలో)

## కంట్రాక్టర్ కృష్ణాజీరావు అరెస్టు

హైదరాబాద్, మే 29

రాష్ట్రంలో జరిగిన ఎరువుల కుంభకోణంలో ప్రధాన పాత్ర గలిగిన కడప, అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాల మార్కెట్ కోపరేటివ్ సొసైటీల కాంట్రాక్టర్ శ్రీ యు. కృష్ణాజీరావు (దాసు) ను నిన్న అరెస్టు చేశారు.

శ్రీ కృష్ణాజీరావును నిన్న కడపలో సప్త ప్రదుర్వ సి. బడి ఆఫీసు అధికారి అరెస్టు చేసినట్లు అధికారపూర్వకంగా నెడిక్కడ తెలియచేశారు. మార్కెట్ సొసైటీలను మోసం చేయటంలో కూడా శ్రీకృష్ణాజీరావుకు పాత్ర వున్నదని పోలీసులు తెలియజేశారు.

కొంతకాలం నుండి అరెస్టు కాకుండా తప్పించుకుంటున్న శ్రీ కృష్ణాజీరావును క్రిమినల్ పీనల్‌కోడ్ 401 సెక్షన్‌కింద అరెస్టు చేశారు.

కడప మేజిస్ట్రేటు మెజిస్ట్రేట్ కోర్టుముందు శ్రీ కృష్ణాజీరావును హాజరు పరచగా జూన్ 2 వరకు కస్టడీలో వుంచవలసిందిగా మెజిస్ట్రేట్ ఉత్తర్వు జారీచేశారు.

అయితే తమవారి లక్షరూపాయల సెక్యూరిటీపైన శ్రీ కృష్ణాజీరావును బెయిలు యిచ్చారు

## వ్యవసాయశాఖ డైరెక్టరు నియామకం

### శ్రీ రామచంద్రారెడ్డి నియామకం

హైదరాబాదు మే 29

వ్యవసాయశాఖ డైరెక్టరుగా నాన్‌టెక్నికల్ వ్యక్తిని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయించుకున్నదని తెలంగాణా యునైటెడ్ ప్రభుత్వ నాయకులు శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడిక్కడ ఒక ఎత్తిన గోష్ఠిలో విమర్శించారు.

వ్యవసాయ శాఖ డైరెక్టరుగా నియమితులైన శ్రీ సుబ్రహ్మణ్యంగారు తనకు వ్యక్తిగతంగా ఆత్మీయులమైన గౌరవమున్నదని అయన చెప్పారు

ప్రభుత్వ తీర్మానం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ అసిస్టెంట్ల అసోసియేషన్ వ్యక్తపరిచిన విషయం వాస్తవాలకు విరుద్ధమే. పునర్విచారణ జరగాలని కూడ ఆ అసోసియేషన్ డిమాండ్ చేసింది. దీర్ఘకాలంగా అక్కడ నాన్‌టెక్నికల్ వ్యక్తిని డైరెక్టరుగా ప్రమోట్ చేయాలని కోరింది

టెక్నికల్ డిపార్టుమెంటులో నాన్‌టెక్నికల్ వ్యక్తులను నియమించ కూడదని పరిపాలనా సంస్కరణల కమిటీ చారిత్రాత్మకం నిర్ణయించిన విషయాన్ని శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

## శ్రీకాకుళంజిల్లాలో భూస్వామి హత్య

### నక్సలైట్లపనే

హైదరాబాద్ మే 29

శ్రీకాకుళంజిల్లా అల్లూరు గ్రామంలో నిన్న నక్సలైట్లుదాడి జరిపి అగ్రమాన భూస్వామిని అతని కొడుకును హత్యచేశారు. భూస్వామి కొడుకు ఆ గ్రామ సర్పంచ్. భూస్వామి దువ్వాడ జగన్నాయకుడు సర్పంచ్ రామారావుకు తమ యింటిముందు నిద్రపోతుండగా 10 మంది నక్సలైట్లు దాడి జరిపి ఈ హత్య చేసినట్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం తెలియచేస్తున్నది.

వారిద్దరి హత్యచేసిన తరువాత నక్సలైట్లు ఇంటిలో ప్రవేశించి, బంగారు నగలు, నగదు వస్త్రాలు, కొన్ని దస్తావేజులు తీసుకుపోయారు

తరువాత నక్సలైట్లు గ్రామ మునసబు శ్రీ డి. సోమనాథం ఇంటిపై దాడిచేసి బంగారునగలు నగదు, వస్త్రాలు తీసుకుని పోయారు.

తాము స్వాధీనం చేసికొన్న వస్త్రాలను తీసుకొని పోతుండగా వచ్చిన ప్రజలను చెదరగొట్టేందుకు నక్సలైట్లు బాంబులను ప్రేల్చారు.

పోలీసులు శోధన చేపట్టి, నక్సలైట్ల కొరకు తీవ్రంగా గాలిస్తున్నట్లు పోలీసు కార్యాలయానికి అందిన సమాచారం తెలియచేస్తున్నది.

## బ్రిటన్ పార్లమెంటు రద్దు

న్యూఢిల్లీ మే 29

జూన్ 18 వ తేదీన ఎన్నికలకు సన్నాహంగా బ్రిటన్ పార్లమెంటును నేడు రద్దు చేశారు.

రెండు మూడు రోజుల క్రితం జరిగిన సమూహ ఎన్నికలలో లేబర్‌పార్టికి కన్సర్వేటివ్‌పై కొద్ది మెజారిటీ వున్నట్లుతేలిందని బి. బి. సి తెలియచేసింది

## భారత్ - బర్మా సరిహద్దు కమిషన్ చర్చలు పూర్తి

రంగూన్, మే 29

భారత - బర్మా దేశాల సరిహద్దు గుర్తింపు సంబంధించిన నాల్గు రోజుల చర్చలు ఉభయ దేశాల జాయింట్ కమిషన్ నేడు పూర్తి చేసింది

1970 71లో ఉభయ దేశాల మధ్య గల 375 మైళ్ళ సరిహద్దులో 225 మైళ్ళ మేరకు సరిహద్దు గుర్తు పాతుతారు

కమిషన్ వచ్చే సమావేశం 1971 మేలో భారతదేశంలో జరుగుతుంది

[illegible] ప్రతినిధివర్గ సహకార [illegible] బర్మా ప్రభుత్వం కృతజ్ఞత తెలిపింది.

## భారత్‌కు ఆర్థిక సహాయ సంస్థ సహాయం

పారిస్, మే 29

నిన్న ఇక్కడ జరిగిన 12 దేశాల భారత సహాయక సంస్థ సమావేశంలో, భారత దేశానికి గత సంవత్సరం కన్నా ఈ యేడు ఆర్థిక అర్థిక సాయం లభించే సూచనలు వ్యక్తపరచారని భారత్ ఆర్థికశాఖ కార్యదర్శి డాక్టర్ ఐ. జి పటేల్ ఎ. డి. ఎఫ్ ప్రతినిధులతో చెప్పారు

శ్రీ పటేల్ భారత్ తరపున ఆ సమావేశంలో పాల్గొన్నారు.

ఆర్థిక సహాయ సంస్థ గత సంవత్సరం 110 కోట్ల డాలర్లు సహాయం చేస్తామని వాగ్దానంచేసి కడకు 82 కోట్ల డాలర్లు మాత్రమే చెల్లించిందని ఈ సంవత్సరం అలా కాక వాగ్దానంచేసిన మేరకు ఆర్థిక సహాయం అందజేస్తుందని అన్న ఆశాభావాన్ని శ్రీ పటేల్ వ్యక్తం చేశారు.

### భారత్ హర్షం

భారత్‌కు విదేశీ సాయం అవశ్యకత గురించి ఆర్థిక సహాయసంస్థ పేర్కొనటం అందరూ ఎల్లభారత్ అధికార వర్గాలు, వ్యాపార వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

1970-71 సంవత్సరంలో భారత్‌కు 1.1 బిలియన్ డాలర్లు అవసరమవుతాయని ఆర్థిక సహాయ సంస్థ అంచనా కట్టింది.

### ప్రభుత్వం, పారిశ్రామికుల మధ్య సంబంధాలు

దేశ ఆర్థిక విధానాల రూపొందింపడంలో పారిశ్రామికులు ప్రభుత్వం దృక్పథాల మధ్య మరింత సన్నిహితత్వం ఏర్పడాలని భారత్ వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షులు శ్రీ డి. సి. కొఠారి నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఈ మధ్య జపాన్‌లో జరిగిన ఆసియా దేశాల మూడవ పారిశ్రామిక, వాణిజ్య సమావేశంలో భారత ప్రతినిధిగా శ్రీ కొఠారి పాల్గొన్నారు.

జపాన్ ప్రభుత్వం-జపాన్ పారిశ్రామికుల దృక్పథాలలోవున్న భావసామ్యత కారణంగానే జపాన్ ఆర్థికంగా బాగా పురోగమించిందని అయన వక్తలా సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

భారతదేశం వ్యాపార రంగంలో పెట్టుబడులు పెట్టడానికి జపాన్ సిద్ధంగా వుందనీ, అయితే కొన్ని రాజకీయ పరిస్థితులు, మన్నుల విధానం కాలాలు సమస్యలు ప్రతిబంధకాలుగా ఉంటున్నవని అయన తెలియచేశారు.

అన్ని పరిస్థితులు అనుకూలంగా ఉన్న కారణాన జపాన్ తన పెట్టుబడులను ఇండొనేషియాలో వినియోగిస్తున్నదని కూడా శ్రీ కొఠారి పేర్కొన్నారు.

## ఎన్నికలఫలితాలపై మాస్కోవర్గాలహర్షం

మాస్కో, మే 29

సింహళం సార్వత్రిక ఎన్నికలపై సోవియట్ పత్రికలు హర్షం వెలిబుస్తూ, ప్రజాతంత్ర, ప్రగతిశీలశక్తులకు యిది ఖచ్చితమైన విజయమని పేర్కొన్నారు.

ప్రావ్దా పూర్తిగా సింహళం ఎన్నికలకు ప్రాధాన్యతను యిచ్చి ప్రకటించింది ఇతర వార్తా సంస్థలు కూడ ఈ వార్తకు బాగా ప్రచురించాయి.

అనియన్లకు వ్యతిరేకంగా అనియన్లను పురికొల్పే సామ్యవాద విధానాన్ని ఆసియా దేశాలు ప్రజలు వ్యతిరేకించినట్లు ఎన్నికల ఫలితాలు తెలియచేస్తాయి. ప్రగతిశీల ప్రభుత్వాలకు అనుకూలంగాను, స్వాతంత్ర్యాధికారాన్ని, శాంతి సహజీవన ప్రయోజనాల దృష్ట్యా ప్రగతిశీల సామాజిక పరివర్తన విధానాన్ని బలపరుస్తూ అసియా ప్రజలు ముందుకు వచ్చారు అని ప్రావ్దా పేర్కొన్నది. ప్రావ్దా ప్రచురించిన ఈ వార్తను న్యూఢిల్లీలో ఆ పత్రికా విలేకరి మారెన్ నికోవ్ ఎంపించారు.

సింహళ జాతీయ విధానాలలో సమూలమైన మార్పులు రాగలవని, విదేశాంగ విధానంలోనూ కొంతమార్పు వుండుందని దౌత్య నిపుణులు భావిస్తున్నారు.

సిరిమావో ప్రధుర్వంలోని సమసమాజ సంఘటన పూర్తి మెజారిటీ వచ్చినందుకు ప్రావ్దా సంతృప్తిని వెలిబుచ్చింది. వామపక్షపార్టీలు బలపడినందుకు వీటిలో అండారు నాయకే తిరిగి అధికారంలోకి వచ్చినందుకు కూడా ప్రావ్దా సంతృప్తిని ప్రకటించింది

## ఐరాసవర్గాల విస్మయం

న్యూయార్క్, మే 29

సింహళ ఎన్నికలలో సిరిమావో నాయకత్వాన శ్రీలంక ఫ్రీడంపార్టీ సాధించిన అఖండ విజయం ఐ రా స వర్గాలకు పూర్తి ఆశ్చర్యం కల్గించినట్లు ఏ. టి ఐ విలేకరి శ్రీ నిరంజన్ వ్రాశారు.

అధికార యునైటెడ్ నేషనల్‌పార్టీ అధికారంలో ఆరు దేశాలను ఐరాసవర్గాలను కొలంబో నుంచి అందుకున్న వార్తలు తెలుపుతున్నాయి

## విద్యుచ్ఛక్తి మీటర్ అద్దెలు హెచ్చింపు

విజయవాడ మే 29

ఏప్రిల్ 1 వ తేదీ నుంచి విద్యుచ్ఛక్తి మీటర్ అద్దెలు 100 శాతం నుంచి 300 శాతం వరకు పెంచినట్లు డిప్యూటీ చీఫ్ అకౌంటెంట్ చేసిన పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

సింగిల్ ఫేజ్ మీటరు అద్దె ఇంతవరకు నెలకు 0.50 పైసలు కాగా 1వ తేదీ నుంచి 1 రూపాయి చొప్పున వసూలు చేస్తారు.

పోలిఫేజ్‌కు ఇంతవరకు రు 1½ అద్దె కాగా యికమీదట రు 4½ వసూలు చేస్తారు

ఏ. యస్ మిటర్‌తో సహా ఇతర రకాల మీటర్లకు అద్దె నెలకు రూపాయల నుంచి 12 రూపాయలకు పెంచుతుంది.

నెల లేక నెలలోపు, అవసరంగా బిల్లు తెల్పించినందుకు వేసే 1 శాతం అదనపుపన్ను కనీసం 50 పైసలకు తక్కువ గాకుండా వుంటుంది 1970 ఏప్రిల్ మాసం బిల్లులకు ఈ పద్ధతి వర్తించుతుంది.

## కేంద్ర మంత్రివర్గంలో మార్పులు ?

న్యూఢిల్లీ, మే 29

మారిషస్ పర్యటన ముగిసేవరకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తన మంత్రివర్గంలో మార్పులు చేయకపోవచ్చని తెలుస్తున్నది.

ప్రధాని మారిషస్ పర్యటనకు జూన్ రెండున బయలుదేరుతున్నారు. 8 వ తేదీన ఢిల్లీవస్తారు.

మంత్రి వర్గంలో మార్పులు విస్తరణ ఏ ఐ సి సి. సమావేశం ముందుగానే తర్వాతగానే జరగవచ్చు.

## భూమికోసం దేశవ్యాపిత ఉద్యమం

### జస్. ఎ. అహ్మద్ వివరణ

కలకత్తా, మే 28

జూలై 1 నుండి భారత కమ్యూనిస్టు పార్టీ భారత వ్యవసాయ కార్మిక సంఘం, ఎర్రటి మహాసభల సంయుక్త ఆధ్వర్యాన దేశవ్యాపితంగా భూమికోసం, భూపంపిణీ కోసం ఉద్యమం జరుగుతుందని అఖిలభారత రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జె. ఎ అహ్మద్ నిన్న ఇక్కడ తెలిపారు. ఇందుకుగాను సంయుక్త కార్యాచరణ సంఘం ఏర్పడిందని ఆయన తెలిపారు

కమిటీలో శ్రీయుతులు దండ్ర రాజేశ్వర రావు, రాగానేశ్ (రైతుసంఘ అధ్యక్షులు) మ్యూనీ, సుబ్రమణ్యం (వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు) డాక్టర్ అహమ్మద్‌లు వుంటారని ఆయన చెప్పారు.

## నెల్లూరు దగ్గర రైలు ప్రమాదం

### ఇరువురు మృతి; ముగ్గురికి గాయాలు

హైదరాబాద్, మే 29

ఈ రోజు మధ్యాహ్నం 1.41 గంటలకు నెల్లూరు దగ్గర తలమంచి స్టేషన్ వద్ద విజయవాడ తిరుపతి ఎక్స్‌ప్రెస్ నాలుగు బోగీలు పట్టాలపై ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు మరో ముగ్గురికి స్వల్పమైన గాయాలు తగిలాయి. దక్షిణ రైల్వేకు చెందిన రైల్ ఏక్సిడెంట్ రిలీఫ్ వాహనం రన్. తం మంచికి చెందిన పాలవర్తకుడు శ్రీ ముంజి రమణయ్య ఈ ప్రమాదంలో మరణించారని రైల్వే అధికారులు ప్రకటించారు.

రెండవ నెల్లూరులోని వైద్య సిబ్బంది వచ్చి గాయపడ్డవారికి వైద్యసహాయం చేశారు.

# సంపద కేంద్రీకరణ నిరోధించాలి

## —ఖాడిల్కర్ స్పష్టీకరణ

మద్రాసు, మే 28

ప్రజాస్వామ్య సుస్థిరతకు, సామాజిక సంఘర్షణ నివారణకు సంపద కొందరి చేతుల్లో కేంద్రీకరించబడటాన్ని నిరోధించాలని కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ నేడిక్కడ అన్నారు.

హిందుస్తాన్ వాణిజ్య మండలి ఏర్పాటు చేసిన వర్షలో పారిశ్రామిక వేత్తల నుద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో దారిద్ర్యం గణనీయంగా వుందన్నారు.

పేదవాడు, ధనవంతుల మధ్య అంతరం తగ్గని పక్షంలో ప్రజాస్వామ్యం మనజాలదన్నారు.

ప్రజాస్వామ్యాన్ని నశింపజేయటం యిప్పటికే పలాలు చేస్తున్నారన్నారు. దేశాన్ని సోషలిజం వైపు నడిపించడానికి తమ పరిపూర్తి పద్ధతులివ్వవలసిందని వ్యాపారస్థులకు పారిశ్రామిక వేత్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

దేశ రాజకీయ సుస్థిరత గురించి దేశంలోనే గాక విదేశాలలో గూడ పెక్కు సందేహాలు కల్గాయని, కాని పార్లమెంట్ బడ్జెటు సమావేశం ఆ సందేహాలను పటాపంచలు చేసిందన్నారు.

## త్వరలో ఉక్కు కర్మాగారాల ఉద్యోగుల విదేశీ పర్యటన

న్యూఢిల్లీ, మే 28

రూర్కెలా, దుర్గాపూర్, బిలాయ్ ఉక్కు కర్మాగారాలకు చెందిన 20 మంది ఉద్యోగులు త్వరలో సోవియట్ యూనియన్, పశ్చిమ జర్మనీ, జపాన్ దేశాలలో పర్యటించుతారు.

ఆయా దేశాలలోని ఉక్కు కర్మాగారాల పనితీరును వీరు పరిశీలించుతారు.

కర్మాగారాల క్రమశిక్షణను గురించి, మేనేజిమెంటులో ఉన్న అభిప్రాయభేదాలను పరిష్కరించుకుంటున్న పద్ధతులను గురించి సరైన సమాచారాన్ని తెలుసుకోవడానికిగాను ఈ రెండు పరిశ్రమల వర్గాలను ఎంపిచేయగల ప్రధాన ఉద్దేశమని ఉక్కుశాఖాస్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో తెలిపారు.

## పైవేట్ రంగంలో పెట్టుబడి కార్పొరేషన్

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రాతిపదికపై పెట్టుబడి కార్పొరేషన్ ప్రైవేటు రంగంలో నెలకొల్పుటకు కేంద్రం ఆనుమతించబోదని ఆయనచెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో బీమాసంస్థ, యూనిట్ ట్రస్ట్‌లు మరింత ఎక్కువ పనిచేయుటకు ప్రభుత్వం దర్యాప్తు తీసుకుంటుందన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో యూనిట్ ట్రస్ట్ విభాగం చొచ్చుకు పోనంతవరకు ప్రైవేట్ రంగంలో ఆ విభాగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం లేదన్నారు.

వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధిలో సమానత్వం ప్రస్తుతం కన్పిస్తున్న దని దేశ ఆర్థిక ప్రగతికి ఇది దోహదకారి కాగలదని ఆయన చెప్పారు.

## తమిళనాడు రాక

మద్రాసు, మే 28

కేంద్ర ఆర్థిక, సరఫరా శాఖ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ తమిళనాడులో పర్యటించేందుకు నేడిక్కడికి వచ్చారు.

ఆయన కోయంబత్తూర్, ఉదకమండలం, కొడైకెనాల్, మదురైలను దర్శిస్తారు.

## మితవాద శక్తులు సృష్టిస్తున్న సమస్యలు

హైదరాబాద్, మే 28

దేశంలో మితవాద శక్తులు సృష్టిస్తున్న సమస్యలను మద్రాసులో జరిగే 3 నుండి జరిగే కాంగ్రెసు సోషలిస్టు ఫోరం సదస్సు చర్చిస్తుంది.

పారిశ్రామికాభివృద్ధిశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడీ విషయాన్ని ఇక్కడ చెప్పారు.

మద్రాసులో జరిగే కాంగ్రెసు సోషలిస్టు ఫోరం సదస్సు మూడు రోజులపాటు జరుగుతుందన్నారు.

దేశం నలుమూలల నుండి దాదాపు వేయి మంది ప్రతినిధులు హాజరవుతారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, మంత్రులు హాజరవుతారు.

ఎజెండాను గూర్చి గాంధీ భవన్‌లో స్థానిక నాయకులతో శ్రీ రెడ్డి చర్చించారు.

ఆంధ్ర ప్రదేశ్ నుండి వందమంది ప్రతినిధులు హాజరవగలరని ఆయన అన్నారు.

## మెకాంగ్ డెల్టాలో అమాయకుల హత్య

### అమెరికా అధికారులపై ఆరోపణ

వాషింగ్టన్, మే 29

దక్షిణ వియత్నాంలో మెకాంగ్ డెల్టా ప్రాంతంలో గత జూన్ మాసంలో అనేక మంది అమాయక పౌరుల్ని అకారణంగా హత్య చేశారని ఇద్దరు అమెరికా సైనికాధికారులపై నిన్న ఆరోపణ చేయబడింది.

కెప్టెన్ విన్సెంట్ హార్ట్‌మన్, రాబర్ట్ లీలపై ఈ ఆరోపణ చేసినట్లు రక్షణశాఖ ప్రకటించింది. పౌర నివాస గృహాలమీద కాల్పులు జరపవలసిందిగా ఈ ఇద్దరు అధికారు తమ సైనికులకు ఆదేశాలు యిచ్చి 1969 జూన్ 15న ఈ హత్యాకాండకు పాల్పడ్డారు.

ఈయిద్దరు అధికారులు నైట్ఇన్‌ఫాంట్రీ డివిజన్‌లో పనిచేస్తున్నారు.

ఈ యిద్దరు అధికారులు కోర్టు మార్షల్ చేసే విషయం పరిశీలనలోవుంది.

## సెంటో కూటమి పట్ల పాక్ వైముఖ్యం

న్యూఢిల్లీ, మే 28

సెంటోలోనికి పట్ల పాకిస్తాన్‌కు ఆసక్తి లేదనీ పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది. ఇటీవల ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ కూడా ఇటువంటి ప్రకటన చేశారు.

## అందరూ మహిళలే!!

భోపాల్, మే 28

మధ్యప్రదేశ్, షాహ్‌డోల్ జిల్లాలో ఘూబండ్ గ్రామపంచాయితీకి రెండవ దఫా కూడా అందరూ మహిళలే ఎన్నికయ్యారు. ఈ విషయం ఇక్కడ అధికారులు వెల్లడించారు.

ప్రస్తుత పంచాయితీ లాగే గత ఎన్నికల్లో గూడా ఆ గ్రామ పురుష వరేణ్యులు, స్త్రీల నిర్వహణా శక్తి తమకంటే ఎక్కువగావుందని గ్రహించారట ఇక మరి గొడవెందుకులేఅని పంచాయితీ మొత్తానికి పోటీ లేకుండానే మహిళలను ఎన్నుకున్నారట!

## భివాండిలో పూర్తి ప్రశాంతత

బొంబాయి, మే 28

భివాండి, జలగాంలలోనూ, కోల్హాపూర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోనూ, పరిస్థితి పూర్తి ప్రశాంతంగా వున్నదని అధికారవర్గాలు తెలిపాయి.

పై ప్రాంతాలలో ఈ మహాపరాధంతో మతకల్లోలాలు చెలరేగి 160 మంది బలి అయిన విషయం పాఠకులకు విదితమే.

భివాండిలో రాత్రియంతా పురుషుల సహాయం వరకు అమలులో వుంటున్న కర్ఫ్యూ రేపటితో సడలింపబడుతుంది అయితే తిరిగి కర్ఫ్యూను పొడిగిస్తారా లేదా అనే విషయం నేటి రాత్రి ప్రొద్దుపోయేవరకు తెలియరాలేదు.

థాణా కాలూనాలోని ఒకానొక గ్రామంలో గత రాత్రి ఒక పశువుల కొట్టానికి కొంత మంది దుండగులు నిప్పంటించగా ధాన్య రిజర్వు పోలీసులు ఒక రెండు కాల్పులు జరిపారని మహారాష్ట్ర పోలీసు కేంద్ర కార్యాలయం తెలియజేసింది.

ఈ కాల్పులలో ఎవరూ గాయపడలేదు పశువుల కొట్టం దగ్ధమై దు. 3 వేల నష్టం వాటిల్లింది.

థాణా సమీపంలోని బెలాపూరు రోడ్డువద్ద గత రాత్రి జరిగిన మరొక పటనలో కలప సామాగ్రిని తగులబెట్టారు.

ఇటీవల జరిగిన కల్లోలాలతో ఈ పటనకు సంబంధంలేదని పోలీసులు తెలియజేశారు.

మండుల ధరల తగ్గింపు ఉత్తర్వు

# ఉత్పత్తిదారుల కుట్రలను నిరోధించేందుకు చర్యలు

## కేంద్ర ఆరోగ్య, రసాయనాల, మంత్రిత్వశాఖల సంప్రదింపులు

న్యూఢిల్లీ, మే 29

కేంద్ర ప్రభుత్వం విధించిన మందుల కంట్రోలు ఉత్తర్వు దృష్ట్యా మందుల పరిశ్రమలో సంక్షోభం కల్గిద్దామని మందుల ఉత్పత్తిదారులుచేసే ఎలాటి సవాలు ప్రయత్నాలనైనా అరికట్టేందుకు, తక్షణ చర్యలు చేపట్టే విషయమై కేంద్ర ప్రభుత్వం పథకాలు వేస్తున్నది.

ఈ విషయమై చర్చించేందుకుగాను పెట్రోలు, రసాయనాల మంత్రి శ్రీ త్రిగుణ సేన, ఆరోగ్యమంత్రి శ్రీ కె. కె. షాలు రెండు మంత్రిత్వశాఖల అధికారులు. డ్రగ్ కంట్రోలర్‌తో సహా నిన్న సమావేశమైనారు.

మందుల ధరల తగ్గింపు ఉత్తర్వును అమలుపర్చేందుకుగాను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ఆరోగ్యశాఖల మందుల కంట్రోలు ఉద్యోగుల పని విధానం పటిష్ట మొనర్చబడుతుంది

మందుల ధరల తగ్గింపువల్ల మందుల స్థాయిలో కల్తీలు వస్తాయేమోనని ప్రభుత్వం భయపడుతోంది కాబట్టి కేంద్ర నిరాక్షకులు మందులు నకలువేసే కంట్రాక్టర్లను ధరలు తగ్గిన మందుల స్థాయి దిగకుండా కనిపెట్టాల్సిందిగా, అందులు తగు ప్రత్యేక దర్యాప్తు గైకొనాల్సిందిగా ప్రభుత్వం కోరుతోంది.

కెమిస్టులు, డ్రగ్గిస్టులు మందుల ధరలు తగ్గాయన్న కోపంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది కల్గించే ఎత్తుగడలు చేపడతారేమోనని అనుమానంతో, అవసరమైతే మందులపంపిణీకి రాష్ట్రప్రభుత్వపై ద్వ సంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సిద్ధపరచి వుంచేందుకుగాను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని కోరవచ్చునని తెలుస్తున్నది.

డ్రగ్గిస్టులు, కెమిస్టులు తమ కమిషన్‌ను ప్రభుత్వం తగ్గించివేసిందనే కోపంతో వారు గ్రామీణ ప్రాంతాలలో పై విధమైన ఇబ్బందులను కల్గిస్తారేమోనని ప్రభుత్వం భయపడుతున్నది

మందులకు డిమాండ్ పుంజుకుంటుందనే ప్రభుత్వ వైద్య సర్వీసులకు కొనుగోలుచేసే మందులను పెంచే ఎత్తుగడను కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

అంటే ప్రస్తుత బడ్జెట్‌లో వైద్యశాఖకు మందులకుగాను కేటాయించిన మొత్తంతోబ్బు ధరల తగ్గింపువల్ల మిగిలిన డబ్బునుకూడా మందులకే వినియోగించి అధికంగా ఉత్పత్తి దారులకు అమ్మకాలు పెంచే విషయాన్ని పరిశీలిస్తున్నది.

ఏదేమైనా మందుల ధరల తగ్గింపు ఉత్తర్వు పర్యవసానంగా అమలు జరిపే సామాన్య మార్పులనికారావివల్ల ప్రయోజనంలేనట్లు చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ఉత్తర్వులవల్ల కోల్పోయిన మందుల ఉత్పత్తిదారులు ఉత్పత్తి నిలుపుకూ నిరుద్యోగాన్ని సృష్టించటం, మందుల కర్మాగారం నుండి మార్కెట్‌కు మందులు రావటానికి అవరోధాలు కల్గించటం వంటి చిరాకులు కల్గించకుండా నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బెర్హంపూర్ ఘటనపై న్యాయవిచారణ

### ధావన్ హామీ

కలకత్తా, మే 29

బెర్హంపూర్‌లో ధర్నా, బైఠాయింపు ప్రదర్శన జరుపుతున్న ప్రభుత్వ ఉద్యోగులపై పోలీసుల లాఠీఛార్జి ఘటనపై న్యాయ విచారణ జరిపిస్తానని గవర్నర్ శ్రీ ధావన్ ప్రతిపాదించారు.

ఈ ఘటన మొన్న జరిగింది ముర్షిదాబాద్ మెజిస్ట్రేట్‌ను ఆయన కార్యాలయంలో 7 గంటలవాటు ఘెరావ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమన్వయ సంఘ ప్రతినిధివర్గానికి గవర్నర్ పై విధంగా తెలిపారు.

ప్రతినిధివర్గం ప్రతిపాదనలు పరిశీలించి రెండు రోజులలో తమ నిర్ణయం తెలుపుతామని ఉద్యోగుల ప్రతినిధులకు చెప్పారు.

ఆ రోజున ఘటనకు అధికారులే పూర్తి బాధ్యులని, వారిపై తగు శిక్షణా చర్యలు గైకొని, ఉద్యోగులపై కేసులు ఉపసంహరించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## కేంద్ర న్యాయశాఖ మంత్రిగా శ్రీముల్లా?

న్యూఢిల్లీ, మే 29

శ్రీ వనంబల్లి గోవిందమీనన్ మరణం వల్ల ఏర్పడిన ఖాళీకా ఎవరిని నియమించాలనే విషయమై ప్రధాని జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. హైకోర్టు జడ్జీ, పార్లమెంటుసభ్యులు శ్రీ ఎన్. ముల్లా పేరు ఈ సందర్భంగా వినవస్తున్నది. ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని గట్టిగా బలపర్చేవారిలో శ్రీ ముల్లా ఒకరు. త్వరలో అఖిలభారత కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో శ్రీ ఆయన చేరవచ్చని తెలుస్తోంది.

ఐ. యస్. పి. లోని తిరుగుబాటు వర్గం శ్రీ కేశన్ నాయకత్వాన ఇటీవల పి. యస్. పి. లో విలీనం అయింది. ఐ యస్ పి. కనుక కాంగ్రెస్‌లో చేరితే ఐ యస్. పి. గ్రూపు పార్లమెంటరీ నాయకుడు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రమంత్రివర్గంలో స్థానం లభించవచ్చునని అనుకుంటున్నారు. గోవిందమీనన్ మరణంవల్ల కేంద్ర ప్రభుత్వంలో కేరళకు ఎవరు ప్రాతినిధ్యం వహించాలనేది సమస్యగా తయారయింది.

## మచిలీపట్నం రజకుల సమ్మె విరమణ

మచిలీపట్నం, మే 28

8 రోజులుగా కొనసాగుతున్న మచిలీపట్నం రజకుల సమ్మె నేటితో విరమింపబడింది

జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ కుమార స్వామి యిచ్చిన హామీలపై యీ సమ్మె విరమింపబడినట్లు తెలుస్తున్నది విన్న సాయంత్రం రజక సేవా సంఘ ప్రతినిధులు ఆయనతో చర్చలు జరిపారు.

## పాక్-ఆఫ్ఘన్ వాణిజ్య సంబంధాలు

న్యూఢిల్లీ, మే 28

పాక్-ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత విస్తృతం చేసేందుకు రెండు దేశాలు సుముఖంగా వున్నాయని పాక్ రేడియో తెలిపింది.

ఆఫ్ఘన్‌కు ఎక్కువగా ముడిఇనుము విడుదలున్నాయి. వీటిని రెండు దేశాలూ ఉపయోగించవచ్చును. ఈ విషయమై పాక్ విదేశాంగ మంత్రి త్వరలోనే ఆఫ్ఘన్‌కు వెళ్తుంది

అమెరికన్ కాబూల్‌లోనున్నటంచిన పాకిస్తాన్ ప్రతినిధివర్గం, సాంకేతిక సహకారం రెండు దేశాల వ్యాపార అభివృద్ధి, సాంస్కృతిక వ్యాపార సంబంధాలు, వ్యాపార సాంకేతాల మార్పిడి మొదలయిన విషయాలు చర్చించింది ఏ ఏ రంగాలలో పాక్ సాంకేతిక సహకారం అవసరమో వాటిని ఎంతవరకు సిందిగా ఆఫ్ఘన్‌ను కోరింది ఈ విషయంలో ఇంకా చర్చలకు విధులు ప్రతినిధి వర్గాన్ని ఎంపిందుకు ఆఫ్ఘన్ అంగీకరించింది

చర్చలలో యీ సంబంధాలలోని ఇబ్బందులు గూడా చర్చింపబడ్డాయని, భారత సంబంధాల విషయంలో కూడా ఈ సమస్యను పరిశీలిస్తామనీ పాక్ తెలిపింది

## డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులపై విచారణ

హైదరాబాద్, మే29

తెలంగాణా ప్రజాసమితి పేరుతో డాక్టర్ చెన్నారెడ్డి, కొండాలక్ష్మణ్‌లు తమ తమ అభ్యర్థుల విషయమై అధికార వ్యామోహాన్ని కొనసాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని మోసపుచ్చే ధోరణిలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, విముక్తిమార్గానికి విరుద్ధమైన మాటాడుతున్నారని, అట్టి నాయకులను ఇంటి గడప తొక్కనియ్యబోమని శాంతి ప్రజా సమితి అధ్యక్షులు ధైర్యరాజ్ విమోచన వర్గం నుంచి పోటీచేస్తున్న న్యాయవాది శ్రీ కె. శేషాచారి పత్రికా ప్రకటన ద్వారా పోటీదారులకు విజ్ఞప్తి చేశారు.

మొట్ట మొదటి నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డి ఒకసారి ప్రత్యేక తెలంగాణా, మరొకసారి ప్రజాస్వామ్య పేరుతో, మూడవసారి ఉప రాష్ట్రపతి పదవుల పేరుతో ప్రజలను వెర్రిగొట్టి వారికి అష్టకష్టాలే కాకుండా ప్రాణగండాలు కూడా కలిగించిన విషయం ప్రజలు మరచిపోలేదు. తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అందులో ఒకరాగం. అని శ్రీ శేషాచారి అన్నారు.

ఒకేఒక ఉప ఎన్నికలు స్థానం విషయంలో కూడా ఐకమత్యము లేని నాయకులు ఇకముందు సార్వత్రిక ఎన్నికలలో ఐక్యత గురించి పాటుపడగలరని ఆశించడము వ్యర్థం. వారికి కావలసింది డబ్బు, అధికారము మాత్రమే అని విమర్శించారు.

## విద్యార్థుల కథానికల పోటీ

హైదరాబాద్, మే 29

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి రచయితలసంఘం తరపున త్వరలో ఒక "కథా సంకలనం" వెలువడనున్నది. ఆ సందర్భంలో ఒక "కథానికల పోటీ"ని నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో ఉస్మానియా విశ్వవిద్యాలయంయొక్క ప్రతి అనుబంధ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనవచ్చును.

నిబంధనలు: రచనలు 15 రాపులకు మించరాదు. పేజీకి ఒకవైపున మాత్రమే రాయాలి రచనలు సంఘగోష్ఠివారు, 2వ విద్యార్థిరచయితల సంఘం సభ్యత్వం దుయుయిగా వుంటాయి రచనలు జూన్ 20వతేదీలోగా ఈక్రింది అడ్రసుకు పంపవలయును, ఎన్నికైన 20 కథానికలలో మూడింటికి బహుమతులు అందచేయబడతాయి. ఇంకా వివరాలకు ఈ క్రింది అడ్రసుకు ఉత్తరం రాయవచ్చు

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి రచయితల సంఘం, 11.6 550 దేవిలాగ్ నాంపల్లి హైదరాబాద్-1.

# ప్రమాణస్వీకారం

(1 వ పేజీ తరువాయి)

ఈమె 1940 లో వివాహమాడారు. తర్వాత సిరిమావో సింహళ రాజకీయ రంగంలో ప్రవేశించి చురుకైన పాత్ర నిర్వహించారు.

1959 లో బండారు నాయకే హత్య గావింపబడటంతో ఆ తర్వాత సంవత్సరంలో సింహళ ప్రభుత్వ సారథ్యాన్ని చేబట్టి ప్రపంచపు మహిళాప్రధానిగా ప్రముఖ స్థానం సంపాదించుకొన్నారు.

ప్రధాని పదవిని అయిష్టంగా చేపట్టినా ఆమె సమర్థవంతంగా నిర్వహించారు.

1960 జూలై ఎన్నికల్లో ఆమె పార్లమెంటులో పోటీ చేయకుండా తన యావత్ శక్తిని లంక ప్రేమ పార్టీ అభ్యర్థుల విజయానికి వినియోగించారు.

"నాకు అధికారం అక్కరలేదు. నా భర్త నిర్వహించిన రాజకీయాలను ముందుకు తీసుకుపోయే పార్టీ అభ్యర్థులకు నాయుడిటం నా విధిగా భావిస్తాను" అని ఆమె ప్రకటించారు.

1960 ఎన్నికలపై ఆమె ప్రభావం బాగా పడింది 151 సీట్లలో 46 స్థానాలు లంక ప్రేమ పార్టీకి లభించి రెండో పెద్దపార్టీగా పార్లమెంటులో ఆవిర్భవించింది. పార్టీపై ఆమె ప్రభావం బాగా పెరిగింది. జూలై ఎన్నికలలో లంక ప్రేమ పార్టీ, కమ్యూనిస్టుపార్టీ లంకసమసమాజపార్టీల సంఘటన విజయం సాధించింది.

సిరిమావో ఎన్నికల ప్రచారానికి స్వయంగా సారథ్యం వహించి నిర్వహించారు ఆమె పార్టీకి పార్లమెంటులో 78 సీట్లు మెజారిటీ లభించింది.

తర్వాత పార్లమెంటు ఎగువసభ సెనెట్‌కు ఎన్నికలయి, ప్రప్రథమ మహిళా ప్రధానిగా సింహళ ప్రభుత్వాన్ని సారథ్యం వహించారు. ప్రధాని పదవి చేపట్టిన మొదటి సంవత్సరంలోనే అనేక ప్రగతిశీల సంస్కరణలు తెచ్చారు. విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేయకుండా హామీ యిచ్చిన విద్యాలయాలు మరిన్ని మరిన్ని స్కూళ్ళన్నింటిని స్వాధీనం చేసుకొని దేశమంతటికి ఒకే రకమయిన విద్యా విధానాన్ని అమలుచేస్తారు.

సింహళ భాషను ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులలో అధికార భాషగా చేశారు. జీవిత బీమా వ్యాపారాన్ని స్వాధీనం చేసుకొని తన సోషలిస్టు తరహా కార్యక్రమం అమలుకు నాందినిలిపారు.

బడియుడే స్వభావంగల సిరిమావో ఈ కాలంలో స్థిర చిత్తురాలుగా, పరిపాలనా దక్షత గల నిబద్ధత మనిషిగా ప్రఖ్యాతిగాంచారు.

జాతీయ రాజకీయాలతోపాటు, అంతర్జాతీయ రాజకీయాలలో కూడా ఆమె ముందడుగు వేశారు. 1961 మార్చిలో ప్రత్యేకంగా ఆమె అధికారయుతంగా దేశకూటమి లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ ప్రధానుల సభకు హాజరయ్యారు. ఆ మహా సభ రెండు విధాలుగా విశిష్టమైనది. కామన్‌వెల్త్ నుండి ఆ సమావేశంలోనే దక్షిణాఫ్రికా పైకి దొలిగింది.

ప్రత్యేకంగా కామన్‌వెల్త్ తర్వాత ఒక ఆసియా దేశం తరపున ఒక మహిళకు నాటి ప్రధానుల సభకు కూర్చునే గౌరవం లభించింది

ఆరవ సంవత్సరం సెప్టెంబరులో బెల్గ్రేడ్‌లో జరిగిన అలీన దేశాల సమావేశానికి సిరిమావో హాజరయ్యారు. ఈ సభలో మహిళగా, మాతృమూర్తిగా, ఆమె చేసిన ఉద్వేగపూరిత, ఉన్మాదం కల దేశాల ప్రజల్ని ఉత్తేజితుల్ని చేసింది ప్రపంచ ఎత్తికలన్నీ ఎతాకట్టుకలతో ఆమె ప్రసంగాన్ని ప్రముఖంగా ప్రచురించాయి

"అణుయుద్ధిక భూత ప్రధానానికి లోనయి, తమపిల్లల ఆరోగ్యమును పాలపుతారంటే ప్రపంచంలో ఏ తల్లి సహించజాలదు" అని ఆమె స్పష్టం చేశారు.

1962 లో భారత-చైనా సరిహద్దు సంఘర్షణ తర్వాతరెండుదేశాలమధ్య సఖ్యతాభావ సమస్యను తీసికొని మరోసారి శ్రీమతి సిరిమావో ప్రపంచ ప్రజల్ని ముగ్ధుల్ని చేశారు. భారత-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబో ప్రతిపాదనలపేర ఆమె చేసిన సూచనలు శాంతి కాముకుల మన్ననలు పొందాయి. భారతదేశం ఆమె ప్రతిపాదనలను ఆమోదించింది. కొలంబో దేశాల సూచనపై చైనాచే ఆ ప్రతిపాదనలు అంగీకరించబడటానికి ఆమె పెకింగ్ వెళ్ళారు కాని చైనా నాయకుల మంకుపట్టువల్ల ప్రతిపాదనలు కాలగర్భంలో కలిసిపోయాయి.

వివిధపార్టీల బలాబలాలు ఇలావున్నాయి:

| | |
|---|---|
| శ్రీ లంక ప్రేమపార్టీ | 90 |
| ట్రాట్స్కీ సమసమాజపార్టీ | 19 |
| కమ్యూనిస్టుపార్టీ | 6 |
| అధికార యునైటెడ్ నేషనల్‌పార్టీ | 17 |
| తమిళ ఫెడరల్‌పార్టీ | 13 |
| తమిళ కాంగ్రెస్ | 3 |
| ఇండిపెండెంట్లు | 2 |
| మొత్తం | 151 |

సింహళ పార్లమెంటులోని 157 స్థానాలలో 151 స్థానాలు ప్రజా ప్రతినిధులు ఎన్నుకోబడేవి మిగతా ఆరు ప్రధాని సలహాపై గవర్నర్ జనరల్ నామినేట్ చేస్తారు. ప్రస్తుతం ఒక స్థానంలో నామినేషన్ వేసిన అభ్యర్థి మరణించడంతో ఎన్నిక వాయిదా పడింది. ఒక స్థానంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది

మొత్తం 150 స్థానాలలో శ్రీలంక ప్రేమపార్టీ, లంక సమసమాజపార్టీ, కమ్యూనిస్టు పార్టీల ఐక్య సంఘటనకు 115 స్థానాలు లభించాయి

ఏ టి బి. విలేకరి యింకా యిలా వ్రాస్తున్నారు:

"శ్రీమతి బండారునాయకే శ్రీ లంక ప్రేమ పార్టీ, యితర వామపక్ష ఐక్య సంఘటన భాగస్వామ్య పార్టీలైన ట్రాట్స్కీ, లంక సమసమాజ పార్టీ, కమ్యూనిస్టుపార్టీల విజయానికి చాలా సానుకూలత వున్న సంఘటన. పోషిస్తున్న వ్యవస్థను నిర్మించాలన్నదే తమ ధ్యేయం అని శ్రీమతి బండారు నాయకే ఎకటించింది. గతంలో శ్రీమతి సిరిమావో ఇద్దరుకుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

శ్రీమతి బండారు నాయకే యిలాంటి పోషిస్తు భావాలతోనే, పేదల, తాడిత ప్రజల సంపూర్ణ సహకారంతోనూ, అధికారంలోనికి వచ్చారు. సర్ జాన్ కోటేలావాలా నాయకత్వాన్నున్న యునైటెడ్ నేషనల్ పార్టీని ప్రజా సహకారంతో చిత్తుగా ఓడించారు.

తన వివాహంకూడా బండారునాయకే వివాహలేని పంటాపరంగా శ్రీమతి బండారు నాయకే నృత్యంచేస్తూ పూనిలదేవారికి ఆత్మస్థైర్యం కల్గించి డిల్లీ సేనానాయకే మీద ప్రయోగించడమైన విజయం సాధించారు.

శ్రీమతి సిరిమావోమీద సేనా నాయకేకు మూడింట రెండువంతులు మెజారిటీ వుండడం చాలా ప్రముఖమైన విషయం.

సింహళం స్వాతంత్ర్యం పొందిన తరువాత ఏ ప్రభుత్వానికి యింతటి స్థిరత్వం ఏర్పడలేదు. ఈ మెజారిటీ ఆమెకు అనేక విధాల ఉపయోగపడుతుంది. రాజ్యాంగ సవరణకు, బ్యాంకుల జాతీయకరణ, రిజర్వు కంపెనీలను పట్టుకొని వుంచుకున్న విదేశీ ఎజెన్సీలపై ఆజమాయిషీ వుండడానికీ, యీ మెజారిటీ ఉపయోగపడుతుంది.

నూతన రాజ్యాంగం రూపొందించడానికి వీలుగా కొత్తదైన 7 వ పార్లమెంటును రాజ్యాంగ నిర్ణాయక సభగా పని చేయించాలని ఆమె తన ఎన్నికల ప్రణాళికలో తెలిపింది.

సోషలిస్టు ప్రజాస్వామ్య లక్ష్యాలను సాధించడానికి, పౌరులందరికీ ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ సంపాయించడానికి నూతన రాజ్యాంగం రూపొందించాలని ఆమె తెలిపారు.

అనుకున్నదానికంటే ఆమెకు అధికంగా ప్రజల ఆదరణలు లభించాయి. యునైటెడ్ నేషనల్ పార్టీ పాలనలో రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల జీవనవ్యయం పెరుగుదలవల్ల ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి జ్వాలలు చెలరేగాయి.

## తొలి వార్తలు

కొలంబో, మే 28

నూతన ప్రభుత్వం యేర్పాటు చేయవలసిందిగా గవర్నర్ జనరల్ విలియమ్ గోపల్లవ శ్రీమతి బండారునాయకేను ఆహ్వానించిన తరువాత యీ రోజు రాత్రి ఆమె తన సహచరులతో చర్చలు ప్రారంభించారు.

సింహళంలో నూతన సోషలిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే సమస్యపై ఈ చర్చలు జరుగుతున్నాయి.

రేపు ఉదయం శ్రీమతి బండారు నాయకే ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయవచ్చునని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

విజయవార్త విన్న తరువాత కొంత సేపు శ్రీమతి బండారునాయకే కొలంబోకు 38 కిలోమీటర్ల దూరంలోవున్న తన నివాస గృహంలో గడిపారు.

ప్రత్యేక ప్రార్థనలు జరిపి బుద్ధుని విగ్రహానికి శ్రీ॥ శ్రీ॥ బండారునాయకే విగ్రహానికి పూలమాలలువేశారు.

"ఎన్నికయిన బండారు నాయకే సజీవంగా వున్న బండారు నాయకే కంటే దృఢమైన వ్యక్తి"అని ఆమె తన విజయవార్తల అనంతరం పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

"నేను గెలిచింది ఆ విజయమంటే గత 5 సంవత్సరాలుగా ప్రజలు నానుయాతనలను ఎదుర్కొన" అన్నారు.

## ప్రధాని అభినందన

న్యూఢిల్లీ, మే 23

సింహళ రాష్ట్రపతిక ఎన్నికలలో అఖండ విజయం సాధించిన శ్రీమతి సిరిమావో బండారునాయకేకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు అభినందన సందేశం పంపించారు.

శ్రీమతి సిరిమావో బండారునాయకేకు ప్రధాని పంపించిన కేబుల్‌లో యింకా యిలా వుంది.

"రాష్ట్రపతిక ఎన్నికలలో విజయం సాధించిన మీకు నా హృదయపూర్వక అభినందనలు, రానున్న సంవత్సరాలలో ఉభయదేశాల మధ్య ప్రస్తుతం వున్న సమ్మిళిత సంబంధాలు యింకా సుదృఢం గాగలవని విశ్వాసంతో వున్నాను."

## భారత-సింహళ ఒప్పందం

భారత-సింహళ దేశాల మధ్యగల సమస్యల పరిష్కారానికి ఆమె చేసిన కృషి అమోఘమైనది సింహళంలో భారత సంతతి ప్రజల పౌరసత్వ సమస్యపై 1964 లో శ్రీమతి-సిరిమావో మధ్య ఒప్పందం కుదిరింది

దాదాపు 15 సంవత్సరాలు అపరిష్కృతంగా వున్న ఈ సమస్య పరిష్కారానికి సింహళ ప్రముఖ్యవాదులతో ఆమె చూపిన నేర్పు, దక్షత మరువరానివి.

1964 నాటి దేశంలోని గుత్త వర్తకులపై ఆంక్షలు విధించడానికి తేలదలిన బిల్లు పార్లమెంటులో ఒక్క ఓటుతేడాతో ఓటమి పొందడంవల్ల ఆమె ప్రభుత్వం ఎడిబోయింది లంకప్రేమపార్టీలోనిమితవాదుల వెన్నుపోటు కారణంగా ఆమె తేలదలిన ప్రగతిశీల సంస్కరణలకు తాత్కాలికంగా అవరోధం ఏర్పడింది. కాని ఈ పార్టీ సింహళ ప్రజలు ఆమెకు కనిపిస్తే ఎదురుగా నిలుచుని విచారించాలని ఆమె చేశారు.

బౌద్ధమతావలంబి అయిన సిరిమావోకు ఇద్దరుకుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

# గోధుమ బదులు పత్తి దిగుమతి

## అమెరికాకు భారత్ అభ్యర్థన

వాషింగ్టన్, మే 29

గత అక్టోబరులో పి. యల్. 480 పథకం క్రింద కుదిరిన ఒప్పందం తాలుకు దిగుమతి చేసుకోవలసిన 800 వేల టన్నుల గోధుమల బదులు, పత్తి దిగుమతి చేసుకోవాలని భారత ప్రభుత్వం భావిస్తున్నది.

జూన్ 30వ తేదీతో ఆ ఒప్పందం ముగియనున్నది. దిగుమతి చేసుకోవలసిన గోధుమల విలువ 4.64 కోట్ల డాలర్లు పుంటుంది గోధుమకన్నా పత్తి అత్యవసరమని భారతదేశం అమెరికా వ్యవసాయశాఖకు తెలిపింది.

1971 ఆర్థిక సంవత్సరానికి పి యల్. 480 క్రింద అమెరికానుంచి స్వీకరించే ఋణం గణనీయంగా తగ్గనున్నది.

ఇప్పుడు గోధుమ బదులు పత్తి యివ్వటానికి సమ్మతించినే మొదట అందనా వేసిన 30 లక్షల టన్నుల బదులు 1970లో 18లక్షల టన్నుల గోధుమ మాత్రమే దిగుమతి చేసుకున్నట్లు అవుతుంది.

1971వ సంవత్సరంలో 30 లక్షలటన్నుల గోధుమ, 135వేల టన్నుల సోయాబిక్కుడు గింజలు, 3 లక్షల బేళ్ళు పత్తి దిగుమతికి ఋణం యివ్వవలసిందిగా భారత ప్రభుత్వం అమెరికాను ఇదివరకే కోరివుంది

## ఇండియన్ బ్యాంక్ బ్రాంచి ఆఫీసు

### మొఖాసామున్యాలంపాడులో

విజయవాడ, మే 27

ఇండియన్ బ్యాంకు బ్రాంచి కార్యాలయం యీరోజు ఉదయం యిక్కడ మొఖాసా మున్యాలంపాడులోని శ్రీజి యస్. రాజు ఏవిధి రామభద్ర భవనంలో జిల్లా మేనేజరు శ్రీ ఎన్. సోమేశ్వరరావుగారిచే ప్రారంభోత్సవం చేయబడింది

ప్రారంభోత్సవానికి చాలామంది ప్రముఖులు, స్థానికప్రజలు విచ్చేశారు. చాలామంది పౌరులు వేడే అక్కౌంట్లు ప్రారంభించి, డబ్బు డిపాజిట్ చేసుకున్నారు నూతనబ్రాంచి ఏజంటు శ్రీ ఏండ్రిపోలు కామేశ్వరరావుగారు జిల్లా మేనేజరుకు పుష్పమాలలు సమర్పించి, స్వాగతం చెప్పారు.

ఈ బ్రాంచి ప్రారంభంలో ముత్యాలంపాడు, సత్యనారాయణపురం, రైల్వే క్వార్టర్స్, సిమెంటు ఫ్యాక్టరీ, కేదారేశ్వరపేట, అజిత్‌నగర్ వాసులేగాక, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలుగూడ యీ బ్రాంచివలన సౌకర్యం ఎక్కడింపని విజయవాడ 1 టౌన్ ఏజంటు శ్రీ కె. వి. రామమూర్తిగారు చెప్పారు

## దక్షిణాదిలో పంత్ పర్యటన

న్యూఢిల్లీ, మే 28

ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పనున్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలదాదాపులో పర్యటించడానికి ఉక్కుశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పంత్ న్యూఢిల్లీనుండి రేపు బయలుదేరుతున్నారు.

ఉక్కు ఫ్యాక్టరీల విషయమై ఈ రాష్ట్రాలతో ఆయన ప్రాథమిక సంభాషణలు జరుపుతారు.

## ఆర్. యస్. యస్. కార్యకర్తలపై కేసు నమోదు

### పాత్రికేయులపై దాడి సందర్భంగా

న్యూఢిల్లీ, మే 28

నేషనల్ హెరాల్డు పత్రిక చీఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీ కిషోర్‌చంద్‌పై ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు దాడి జరిపిన సందర్భంగా పోలీసులు 390, 342 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు.

శ్రీకిషోర్‌చంద్‌ను ముందు పోలీసు అసుపత్రికి తీసుకువెళ్ళి తరువాత వెల్లింగ్టన్ ఆస్పత్రిలో చేర్చారు.

ఆయనకు తీవ్రమైన గాయాలు తగిలాయి.

## ఢిల్లీ పాత్రికేయుల యూనియన్ ఖండన

నేషనల్ హెరాల్డు పత్రిక చీఫ్ ఫొటోగ్రాఫర్‌పై ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు జరిపిన దాడిని ఢిల్లీ పాత్రికేయుల యూనియన్ ఖండించింది.

యూనియన్ కార్యదర్శి శ్రీ సురేంద్ర ఒక పత్రికా ప్రకటన చేస్తూ, ఎమర్జెన్సీకాలపత్రికా స్వేచ్ఛకు కూడా ఆర్. యస్. యస్. ప్రమాదకరంగా తయారైందని నేటి దర్యాప్తు జరుపు చేసిందని అన్నారు.

ఈ ఎటుకు దారి తీసిన పరిస్థితులపై విచారణకు ఉత్తర్వును జారీ చేయవలసిందిగా హోం మంత్రిని, లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎ యస్. జూను ఆయన కోరారు.

ఆర్. యస్ యస్‌ను నిషేధించాలని కూడ ఆయన డిమాండ్ చేశారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసిన వారిపై తీవ్రమైన దర్యాప్తు తీసుకోవాలని న్యూస్ పేపర్ మెన్ అసోసియేషన్ డిమాండ్ చేసింది

## ఢిల్లీ మేయరు సమర్థన

నేషనల్ హెరాల్డు చీఫ్ ఫొటోగ్రాఫర్ పై జరిపిన దాడిని ఢిల్లీ మేయరు లాన్సాదాగుప్తా ఆర్ఎస్ఎస్ అరాచకమని ఆయన ప్రకటన చేశారు.

# బెంగాల్‌లో నక్సలైట్ల అరెస్టులు

కలకత్తా, మే 28

బెంగాల్‌లో నక్సలైట్లనే పేరిట అరెస్టులకు వారంట్లు ఇవ్వబడిన 30 వేల మందిలోనూ20శాతంమందిని ఇప్పటికిఅరెస్టు చేయటం జరిగిందని ఒక పోలీసు అధికారి చెప్పారు

ఇందులో ఒకే వ్యక్తిపై ఎన్నో వారంట్లు కూడా ఉన్నాయి. పోలీసు సంఖ్య చాలకా, రాకపోకల సౌకర్యాలులేకా తందర్భీ అరెస్టు చేయలేకపోతున్నట్లు ఆ అధికారి అన్నారు.

ప్రత్యేకంగా ఒక అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఈ వారంట్లకోసమే నియమించబడ్డారని అధికారి చెప్పారు.

జంషెడ్‌పూర్ సమీపంలో ఘాట్సిలాలో పోలీసు ఇన్‌స్పెక్టర్ ఇంటిపై బాంబుదాడి సందర్భంగా అనుమానంపై అన్వేషించబడుతున్న శ్రీ రామేశ్ కుమార్ దాస్‌ను మీరాత పోలీసులు నేడు అరెస్టు చేసినట్లు బైదారా నుండి వచ్చిన సమాచారం తెలుపు తున్నది.

అదనపు కాల్పుల అనంతరం మరో 24 మందిని కూడా అరెస్టు చేసినట్లు అధికార ప్రకటనలో తెలిపారు.

ఘాట్సిలాలో మంగళవారంనాడు నక్సలైట్లు కొందరు ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలోకి మంచినీళ్ల బాగేనుడుగని చెప్పి పోలీసులు పేల్చి బాంబులు పేల్చి సెంట్రీని తుపాకిని తమకు స్వాధీనపర్చాల్సిందిగా కోరారు.

ఈ హడావుడిలో సెంట్రీకుపాకి పేలింది వెంటనే నక్సలైట్లు ఒక జీప్పులో పారిపోయారు. తరువాత ఆ జీప్పు జారుగుడ అడవుల్లో దొరికిందిగాని మనుషులు కూడ మాత్రం లేదు.

దాదాపు 40మంది నక్సలైట్లు ఆజీప్పులో ఉండి ఉంటారని భావించడమైతోంది

స్వాధీన పర్చుకున్న జీప్పులో బాంబులు కర్రలు ఆయుధాలదొరికాయని, బండిలోపల నెత్తురు మరకలుకూడా కన్పించాయని అధికారులు చెబుతున్నారు.

ఇక్కడ దేశంలోని అతి పెద్దదైన అణుశక్తి కమిషన్‌కు చెందిన యురేనియం పారిశ్రామిక కేంద్రంకూడా ఉంది.

ఈ అడవులలో ఇప్పుడు 500 మంది పోలీసులు. ఒక డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌జనరల్ ముగ్గురు పోలీసు సూపరింటెండెంట్లు నాయకత్వాన నక్సలైట్లకై గాలింపు సాగిస్తున్నారు.

అరెస్టయిన నక్సలైట్ శ్రీదాస్‌కు ఒక వేలు దెబ్బతిందని, శరీరంపై కాలిగాయాలు కూడా ఉన్నాయని తెలుస్తున్నది. శ్రీ దాస్‌పై మరొక కేసు కూడా పెండింగులో ఉంది

ఈ అరెస్టయిన వారిలో బ్రిటిషు జాతీయురాలు కూడా ఒకరు ఉన్నట్టు తెలుస్తున్నది. ఆమె పేరు మేరీ పేలర్ అని ఆమెచెప్పారు.

నక్సలైట్ల గ్రూపులో కాల్పులు జరిగిన అనంతరమే అరెస్టు చేయటం జరిగిందని అధికారులు అంటున్నారు. కాల్పులలో ఎవరూ గాయపడలేదన్నారు.

## ఐక్యసంఘటన పునరుద్ధరణకు వ్యతిరేకత

### అజయముఖర్జీ వెల్లడి

కలకత్తా, మే 28

మార్క్సిస్టులతోకూడిన పూర్వపు ఐక్యసంఘటనను పునరుద్ధరించుటకు తమ పార్టీ వ్యతిరేకిస్తుందని బంగ్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అజయ కుమార్ ముఖర్జీ నేడిక్కడ చెప్పారు.

మార్క్సిస్టుపార్టీతో ఎలాంటి సంబంధాలను పెట్టుకోవాలని బంగ్లాకాంగ్రెసు కోరటం లేదన్నారు. మార్క్సిస్టులు ప్రదర్శించిన అనైక్యత, దుందుడుకు ధోరణి ఐక్యసంఘటన కూలిపోవుటకు దారితీసిందని ఆయన అన్నారు.

8 పార్టీల ఐక్యసంఘటనలో బంగ్లాకాంగ్రెస్ చేరే విషయాన్ని గూర్చి మే 30 న పార్టీ కార్యవర్గం చర్చిస్తుందని ఆయన చెప్పారు.

ఈ విషయమై 8 పార్టీలకుండే బంగ్లాకాంగ్రెసుకు ఎలాంటి సమాచారం అందలేదన్నారు.

## పశ్చిమబెంగాల్‌తో ప్రణాళికా సంఘ సభ్యుని చర్చలు

న్యూఢిల్లీ, మే 28

పశ్చిమబెంగాల్ వార్షిక ప్రణాళిక, పంచవర్ష ప్రణాళికలలోని వ్యవసాయరంగ కార్యక్రమాలను గూర్చి చర్చించడానికి ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ వి. వెంకటసుబ్బయ్య జూన్ 2 న కలకత్తా వెళ్తారు.

ఆయన అక్కడ నాలుగురోజులపై విషయాలపై చర్చిస్తారు.

వ్యవసాయరంగ కార్యక్రమాలు ముఖ్యంగా మరమరోక కార్యక్రమం, నీటిపారుదల వ్యవసాయ కార్మికులు, సన్నకారు రైతులసమస్యలపై ఆయన రాష్ట్రప్రభుత్వ అధికారులతోచర్చలు జరుపుతారనిభావిస్తున్నారు.

# మదాయిలో శాంతి బృందం పర్యటన

## ఐక్యసంఘటన సమన్వయ కమిటీ నిర్ణయం

తిరువనంతపురం, మే 28

కేరళ ఐక్యసంఘటన సమన్వయ కమిటీ నేడిక్కడ సమావేశ మయింది హింసాయుత పద్ధతులు జరిగిన మదాయికి అరుగుదు పక్షుల శాంతి బృందాన్ని జూన్ 3వ తేదీన పంపి, అక్కడి ప్రజలకు, జరిగినహింసనిపిచ్చి శాంతిని పునరుద్ధరణ చేయాలని సమావేశం నిర్ణయించింది.

రెండు గంటలపాటు సమావేశం జరిగిన అనంతరం, సమావేశం రేపటికి వాయిదా పడిందని కేరళ కాంగ్రెసు ప్రచార కార్యదర్శి శ్రీ దామోదర్ పిళ్లై చెప్పారు.

ఐ యస్. పి రాష్ట్ర పార్టీ కార్యదర్శి కూడా జరుగుతాయని. అందువల్ల వారికి అనుకూలంగా పుండేట్లు రేపటికి యిదివాయిదావేయబడిందని ఆయన వివరించారు.

రెండురోజులపాటు జరిగిన ఆ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్, హోం అధ్యక్షులు నయ్యద్ అబ్దుల్ రహమాన్ బఫాకి తంగల్, శ్రీ కరన్‌నాయర్ (ప్రార్థమించిన పక్షులు) శ్రీ శ్రీధరన్, శ్రీ కుంజాప్ లతోసహా అందరు రాష్ట్ర మంత్రులు, హాజరయ్యారు. అయితే క్విలన్‌లో ముఖ్యమైన పనిలో ఉన్న శ్రీ కొరాన్ హాజరుగాలేక పోయారు.

ఇంకా కేరళ కరళ పార్టీ అధ్యక్షులు శ్రీ యం. యం. జాకబ్‌కూడా హాజరుకాలేదు. ఆయనస్థానే శ్రీ జోసెఫ్, శ్రీ జాన్‌లు ప్రాతినిధ్యం వహించారు.

## పి. యస్. పి. చేరిక సమస్య

కమిటీ చర్చించిన ప్రధానమైన అంశాల్లో 'ఐక్యసంఘటనలో చేరేందుకు పి యస్ పి, అభ్యర్థన ఒకటి. దీనికి కాసనసభలో ముగ్గురు సభ్యులున్నారు.

అయితే ఐ. యస్. పి. నాయకులు శ్రీ కరుణ్ పి యస్. పి ప్రవేశానికి తీవ్ర అభ్యంతరం చెప్పినట్లు తెలుస్తోంది.

నిన్న ఇక్కడ జరగబోయిన సమావేశమయిన ఐ. యస్. పి. రాష్ట్ర కమిటి, ఐక్య సంఘటన సమన్వయ కమిటీలోనికి పి. యస్. పి. ప్రవేశంపరూపని తీర్మానించినట్లు తెలుస్తోంది. వారింకా పి. యస్. పి. ప్రవేశం ఇతర భాగస్వామ్యపార్టీల వైఖరిని గూడా చర్చించి పి యస్ పి ని సహకరించాలనీ,సమన్వయ కమిటీకి దూరంగా ఉంచాలనీ నిర్ణయించిందని తెలుస్తోంది.

మదాయి సమస్యను వాయిదా వేయలేదని తెలుస్తోంది.

## ఇంజనీరింగ్ పరిశ్రమ కార్మికులకు కనీస వేతనాలు

### పరిస్సాలో

తిరువనేశ్వర్, మే 28

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ పరిశ్రమలో నైపుణ్యంలేని కార్మికులకు కనీస వేతనాలను నూదిందడానికి నియమితమైన కమిటీ సిఫార్సులను ఒప్పా ప్రభుత్వం ఆమోదించింది.

కేంద్ర పబ్లిక్ సిఫార్సుల దృష్ట్యా సమస్యల పరిశీలనకు ఈ కమిటీని ప్రభుత్వం నియమించింది

50 నుంచి 250 వరకు కార్మికులు పని చేస్తున్న ఇంజనీరింగు పరిశ్రమలోని నైపుణ్యం లేని కార్మికులకి కనీస వేతనం రు. 108 లు నుండుతాయని నేటి ప్రభుత్వ ప్రకటన తెలిపింది

తేదాన్ను కడుపుభత్యాన్ని జీవనవ్యయ సూచీతో కలుపుతారు.

అర్ధనైపుణ్యం గలిగిన, నైపుణ్యం గలిగిన కార్మికులకు, ఇతర తరగతులకు చెందిన కార్మికులకు కనీస వేతనాన్ని ఆయా పరిశ్రమలలోని కార్మికుల, పుర్యోగుల మధ్య చర్చలద్వారా నిర్ణయించడం జరుగుతుందని కమిటీ సిఫార్సులని తెలియవచ్చింది.

## మజ్దూర్ యూనియన్ తప్పుడు ప్రచారం

### హరిహరరావు ఖండన

హైదరాబాద్, మే 29

ఆర్. టి సి ఉద్యోగుల యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ హరిహరరావు 25 వ తేదీన మెదక్ డిపోలో ప్రసంగిస్తూ మజ్దూర్ యూనియన్ చేస్తున్న విచిన్నకర కార్యకలాపాలనుగూర్చి వివరంగా వివరించారు.

మజ్దూర్ యూనియన్‌కు చెందిన వారు తప్పుడుప్రచారం చేస్తున్నారనీ, విచ్ఛిన్నకర శక్తులవల్ల ఆర్. టి సి, కార్మికులు జాగరూకులై మెలగాలని ఆయన హెచ్చరించారు.

11 రోజుల సమ్మె వేతనం సాధించిన విషయంగూర్చి యూనియన్ కార్యదర్శి శ్రీ రాము వివరించారు.

వేతన సంఘ సిఫార్సులను యూనియన్ తిరస్కరించిన విషయంగూర్చి కూడా ఆయన కార్మికులకు తెలియచేశారు.

వేతనాలను హెచ్చింపచేయడానికి, అలవెన్సులు, గ్రాట్యూటీలు సాధించడానికి యూనియన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

వేతనాల పెంపుదలకి మజ్దూర్ యూనియన్ పాత్ర మే ప్రయత్నిస్తున్నదన్న తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు

మజ్దూర్ యూనియన్ కార్యకలాపాలు ఎలాంటివో కార్మికులకే బాగా తెలుసుకనుక ఉంటున్నవనియూ ఆయన తెలియ చేశారు.

ఆ మేరకు ఉత్తర్వులు జారీ కానంత వరకు సమ్మె విరమించేది కానప్పుడు బదులుకుందని కూడా ప్రతినిధులు స్పష్టం చేశారు

జంట నగరాలలోని వివిధ ఆసుపత్రుల ఉద్యోగులు వైద్య శాఖ డిప్యూటీ డైరెక్టరు కార్యాలయంముందు గొప్పప్రదర్శనచేశారు.

# భారత్‌కు విదేశీ సాయం

## గత యేడాదికంటే యెక్కువగా వుండగలదని ప్రపంచ బ్యాంక్

పారిస్, మే 28

ఈసంవత్సరం భారతదేశానికి గత సంవత్సరం లభించిన 825 మిలియన్ డాలర్లకంటే అధికంగా విదేశీ సాయం రావచ్చునని తెలుస్తున్నది.

అంతర్జాతీయ కన్సార్టియం సమావేశం తరువాత ప్రపంచ బ్యాంక్ అగ్నేయాసియా శాఖ డైరెక్టర్ పి. పి యం. బార్గర్ పత్రికల వారితో ప్రసంగిస్తూ నేడు ఈ విషయం చెప్పారు.

1969 70 లో భారతదేశ ఆర్థికపరిస్థితి మెరుగుపడిందని ఈ 12 దేశాల కన్సార్టియం ఒక ప్రకటనయిస్తూ తెలిపింది.

ఎగుమతులు గూడా పెరిగాయని అభిప్రాయ పడింది.

## వ్యవసాయ విధానంలో మార్పులు

### కేంద్ర ఆహారమంత్రి సూచన

న్యూఢిల్లీ, మే 29

వ్యవసాయ విధానాన్ని వ్యష్టిగా ఒక్కొక్కరైతుకుసహాయపడే విధానంనుండి ఉమ్మడిగా ఆ సాంతరైతులుఅందరిఅభివృద్ధికి ఉపయోగపడే విధంగా సన్నకారు రైతులకు ప్రమోజనకరంగా సాంద్ర వ్యవసాయ పథకాలు చేసే విధానానికి మార్పు చేయాలని ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు.

ఇంతవరకు ఈ విధానంవల్ల సత్ఫలితాలే వస్తున్నప్పటికీ, దీన్ని దేశవ్యాపితంగాప్రవేశపెట్టడం సాధ్యంకాదని, వివిధమైన వాతావరణ పరిస్థితులు ఇరిగేషన్, వసతులు, తదితరాలు ఆ విధానానికి అవరోధం కావచ్చునని మంత్రి అన్నారు.

ప్రతి ప్రాంతంలోను ప్రతి తరగతికి చెందిన రైతుల అవసరాలను తీర్చే విధంగా వ్యవసాయ విధానం ఉండాలని, దానివల్లనే ఆర్థిక సామాజిక ఉద్రిక్తతలులేకుండా అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఒకే పొలంలో ఎక్కువ పంటలు పండించే విషయమై వ్యవసాయ పరిశోధన భారత్ కౌన్సిల్. పోర్టు పాండేచేరీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న పథకాన్ను ప్రారంభిస్తూ, మంత్రి పై విధంగాచెప్పారు. వ్యవసాయ విశ్వ విద్యాలయాలు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు సదస్సులో పాల్గొంటున్నారు.

ఈ కొత్త వ్యవసాయ విధానంలో చిన్న రైతుల అభివృద్ధివల్ల ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని ఆహార మంత్రి అన్నారు

చిన్న చిన్న భూకమతాలు గల సన్నకారు రైతాంగం ఒక గ్రూపుగా ఏర్పడి సాంద్ర పద్ధతిని పాటించడానికి సామర్థ్యం పొందేందుకు తోడ్పడే విధంగా ఆ వ్యవసాయ విధానం ఉండాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

వ్యవసాయ అభివృద్ధి, ఉత్పత్తిని కూడా దృష్టిలో పెట్టుకోవాలని ఆయన అన్నారు.

ఈసమావేశంలోఒకే పొలంలోఒకటికన్నా ఎక్కువ పంటలు పండించే విధానం చాలా ప్రాధాన్యతకల్గినదని మంత్రి చెప్పారు.

దేశంలో గత 15 సంవత్సరాలుగా ఒకటికన్నా ఎక్కువ పంటలు పండే పొలాల శాతం మొత్తం పొలాలలో ఈ మధ్యకాలంలో పెరగకపోవటం విచారకరమని మంత్రి అన్నారు.

దేశంలో వివిధ ప్రాంతాలలో రైతులు అనుభవంపుపుకోవటానికి వీలుగా పంట విధానాలను వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, రీసెర్చి సంస్థలు, ప్రభుత్వ శాఖలు కలిసి ఎప్పటికప్పుడు కనుగొనాల్సిందిగా మంత్రి విజ్ఞప్తి చేశారు.

## ఐ.ఎస్.ఐ. ఆస్పత్రి ఉద్యోగుల సమ్మె

### కొనసాగింపు

హైదరాబాద్, మే 29

సనత్‌నగర్‌లోని ఇ. ఎస్. ఐ. ఆసుపత్రి ఉద్యోగులు ప్రారంభించిన సమ్మె నేటితో 12 వ రోజుకు చేరుకుంది.

ఒక అసిస్టెంటు, నాన్టెంటు ఉద్యోగ హోదాను అక్రమంగా తగ్గించివేసిన ఆసుపత్రి అధికార్ల దర్యాప్తు నిమిత్తం ఈ సమ్మె ప్రారంభమైంది.

ఈ సమస్యను సమర్థించిందనికి రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి తమ ఆఫీసులో ఏర్పాటు చేసిన సంయుక్త సమావేశానికి ఆరోగ్యశాఖ ఉపకార్యదర్శి, వైద్యశాఖ అధికారులు, ఇ యస్ ఐ ఆసుపత్రి సూపరింటెండెంటు, యూనియన్ ప్రతినిధులు శ్రీ రాజ్‌బహదూర్ గౌడ్, శ్రీ రామచందర్లు హాజరయ్యారు.

ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను సవరించడానికి తగిన ఉత్తరువులు జారీచేసే సమయంలోనే, సమ్మెను విరమిస్తామని యూనియన్ ప్రతినిధులు సమావేశంలో తెలియజేశారు.

ఆ మేరకు ఉత్తర్వులు జారీ కానంత వరకు సమ్మె విరమించేది కానప్పుడు బదులుకుందని కూడా ప్రతినిధులు స్పష్టం చేశారు

## నదీజలాలపై కేరళ, తమిళనాడు ఒప్పందం

మద్రాసు, మే 29

అంతర్ రాష్ట్ర నదీజలాల సంపద విషయమై తమిళనాడు, కేరళ ప్రభుత్వాల మధ్య నేడొక ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ప్రకారంలో తమిళనాడు పబ్లిక్ వర్క్స్‌కార్యదర్శి శ్రీవెంకటబ్రహ్మణ్యం, కేరళ విద్యుత్, జలశాఖ కార్యదర్శి శ్రీ విశ్వనాథన్‌లు సంతకాలు చేశారు

ఈ ఒప్పందం మేరకు, బిరార్‌వియార్, పెరువారి ఎల్లం నదులపై ఆదనంగా మరో రెండు ఆనకట్టలు నిర్మించ బడతాయి. ఈ ఆనకట్టల నిర్మాణానికి రు. 5.6 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా.

ప్రస్తుతం తమిళనాడు ప్రభుత్వం నిర్మిస్తున్న పరూర్ నాథర ప్రాజెక్టు అయిన ఎరంపిళకం-అలియార్ ప్రాజెక్టుకు సంబంధించిన దర్యాప్తు ఈ ఒప్పందం అంతిమ ఒప్పందంగా వుంటుంది.

ఏడాదికి 30 కోట్ల యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే పెరియార్ జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించినూడా ఈ ఉభయ ప్రభుత్వాల మధ్య మరో ఒప్పందం కుదిరింది

## సమన్వయ కమిటీలో పి. ఎస్. పి. కి స్థానం

### ఐ. ఎస్. పి. వైఖరి

తిరువనంతపురం, మే 29

కేరళ ఐక్య సంఘటన సమన్వయ కమిటీలో పి. ఎస్, పి ని చేర్చుకోవాలని యీరోజు సమావేశమవుతున్న సమన్వయ కమిటి నిర్ణయిస్తే మంత్రివర్గంనుండి తమప్రతినిధిని ఉపసంహరించుకుని, బయటనుండి మంత్రివర్గాన్ని ఐ యస్. పి. బలపరచవచ్చునని సూచనప్రాయంగా ఆ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీధరన్ నేడిక్కడ తెలియచేశారు

ఐ యస్.పి. రాష్ట్రకమిటీ రెండురోజుల సమావేశానంతరం ఎర్రికా విలేకరులతో మాట్లాడుతూ సమన్వయ కమిటీలోకికాని, మంత్రివర్గంలోకికాని పి. యస్. పి.ని చేర్చుకొనటాన్ని ఐ యస్. పి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని శ్రీధరన్ అన్నారు.

"యీ నిర్ణయానికి వ్యతిరేకంగా సమన్వయ కమిటీ నిర్ణయిస్తే మంత్రివర్గంలో పాల్గొనకుండ బయటనుండి మద్దతును మాత్రమే యిస్తాం" అని ఆయన పేర్కొన్నారు.

ఐ. యస్, పి రాష్ట్ర కమిటి సమావేశానికి జాతీయసభ్యులు, జిల్లా కమిటీల అధ్యక్ష కార్యదర్శులు వాల్గొన్నారు

## నక్సలైట్ల బెదిరింపు లేఖలు

హైదరాబాద్, మే 29

ఈ మధ్య జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో పాల్గొంటే, వారి కాళ్ళు విరగకొడతామని వరంగల్ జిల్లా ముదిగొండ తాలూకాలోని పంచాయతీ సర్పంచులకు, సభ్యులకు నక్సలైట్లు బెదిరిస్తూ లేఖలు రాశారని తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ నాయకులు శ్రీ యన్. రామచంద్రారెడ్డి ప్రకటనద్వారా తెలుస్తున్నది.

ముదిగొండ తాలూకాలోని చాలా మంది పంచాయతీ ప్రెసిడెంట్లకు నక్సలైట్లు పై విధంగా బెదిరింపుల లేఖలు రాసినట్లు ముదిగొండ మాజీ శాసనసభ్యులు తమతో చెప్పారని శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

# బెంగాల్ పోలీసు దౌర్జన్యాలను ఖండిస్తూ నిరసన దినం

## కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన

కలకత్తా, మే 29

బెంగాల్‌లో రాష్ట్రపతిపాలన సందర్భంగా పోలీసు దౌర్జన్యాలను ఖండిస్తూ జూన్ 19న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దినాన్ని సంయుక్తంగా నిర్వహించాలని కమ్యూనిస్టుపార్టి వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత అటవీశాఖ మహాసభల బెంగాల్ శాఖలు నిర్ణయించాయి.

మూడు సంస్థల ప్రతినిధులు రెండు రోజులపాటు జరిపిన సంప్రదింపుల సమావేశం అనంతరం యీ నిర్ణయంగైకొనబడింది.

రాష్ట్రపతి పాలన కాలంలో నక్సలైట్లు బెంగాల్‌లో జోతేదార్లు, స్వార్థపరవర్గాల ప్రయోజనాలకోసం పోలీసులు జరిపిన దౌర్జన్యాలను రైతాంగ వ్యతిరేక కుట్రలను తాము ఎదుర్కొనిపోరాడుతామని ఈ సమావేశంలో తీర్మానించారు.

విచక్షణా రహితంగా రైతులను అరెస్టు చేయటం తక్షణం ఆపాలని, వారిపై అన్ని కేసులను ఉపసంహరించాలని సమావేశం డిమాండ్ చేసింది.

ఐక్యసంఘటన ప్రభుత్వ పాలన కాలంలో కేటాయించబడిన భూముల నుండి రైతులను తొలగించడమే గవర్నర్ ప్రకటించిన భూమి విధానం ఉద్దేశ్యం అని తీర్మానంలో అండించారు.

పురులియా, బంకురా జిల్లాలను ఇతర దాదిత ప్రాంతాలుగా ప్రకటించి తగురాయతు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది

## గిరిజన ప్రాంతాలకు రేడియో కేంద్రం

### కేంద్రానికి విజ్ఞప్తి

హైదరాబాద్ మే 28

రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలవారి సౌకర్యార్థం ఒక బ్రాడ్‌కాస్టింగ్‌స్టేషన్ ఏర్పాటు చేసే విషయంపై కేంద్రం త్వరితో నిర్ణయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని తెలుస్తోంది

కొంతకాలం క్రితం శ్రీకాకుళం ప్రాంతంలో ట్రాన్సుమీటరు కేంద్రం ఏర్పాటు చేయాలని ముఖ్యంగా నక్సలైట్ల కార్యకలాపాలనుపట్టి. ఈ దర్యాప్తినిచేయాలని రాష్ట్రం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. అయితే శ్రీకాకుళంలో ప్రత్యేకంగా రేడియో కేంద్రం ఏర్పాటుచేసే కంటే విశాఖ కేంద్రం స్థాయి పెంచేందుకే కేంద్రం సుముఖంగా ఉందని తెలుస్తోంది

అంటే విశాఖ కేంద్రం శక్తిని 100 కిలోవాట్లకు పెంచి, ఉత్తరాన ఇచ్చాపురంనుండి, దక్షిణాన కాకినాడవరకూగల గిరిజన ప్రాంతాలకై ఇది ఏర్పాటుచేయనున్నట్టు.

# నాంపెన్ దగ్గర బీకర పోరాటం

## విముక్తి దళాల విజృంభణ

నాంపెన్, మే 29

రాజధాని నాంపెన్‌కు 30 మైళ్ళ దూరంలో వున్న ప్రపెంగ్ పట్టణంచుట్టూ భీకర సమరం జరుగుతున్నట్లు వార్త లందుతున్నాయి.

నగరం నుండి విముక్తి దళాలను పారద్రోలేందుకు కాంబోడియా దక్షిణ వియత్నాం అమెరికా సైన్యాలు, ప్రయత్నిస్తున్నాయని కాంబోడియా సైనిక ప్రతినిధి తెలియచేశారు.

ఇక్కడకు 100 మైళ్ళ దూరంలో వున్న ప్రెస్‌కాలురమ్ పట్టణంగురువారంనాడు విముక్తి దళాలు స్వాధీనం చేసుకున్నాయి. విముక్తి దళాల దాడికి తట్టుకోలేక నాంపెన్ సైన్యాలు వెనక్కు వెళ్ళాయని సైనిక ప్రతినిధి తెలియజేశారు.

క్రాటెస్టంగ్ (స్రాంగ్, టామంగ్‌క్రాసంగ్ పట్టణాలు విముక్తి దళాల స్వాధీనంలోవున్నాయని అన్నారు.

### విముక్తి దళాలచే తిరిగి రబ్బరుతోట స్వాధీనం

గత శనివారం దక్షిణ వియత్నాం సైనికులు తమనుండి స్వాధీనం చేసుకున్న రబ్బరుతోటను విముక్తిదళాలు నేడు తిరిగి స్వాధీనం చేసుకున్నాయి.

ఈ తోటలపై 4000 మంది దక్షిణ వియత్నాం సైనికులు భారీఎత్తున దాడులు జరుపుతున్నారు.

ఈరోజు విముక్తిదళాలు దక్షిణ వియత్నాం సైనికులపై దాడులు జరుపుతున్నారు.

నిన్న రాత్రి విముక్తి దళాలు దక్షిణ వియత్నాం సైనికులపై కాల్పులు ప్రారంభించి అనేక మంది శత్రు సైనికులను హతమార్చారు.

కాంబోడియా సైనికుల ఆధీనంలోవున్న కాంపంగ్‌దాన్ పట్టణంపై విముక్తి దళాలు దాడిజరిపి, శత్రు సేనలను ఓటమి పాల్జేస్తున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి,

## స్టాండర్డ్‌కార్ల ఫ్యాక్టరీ స్వాధీనం సమస్య

మద్రాసు, మే 29

మే 22 వ తేదీ నుండి మూసివేయబడి వున్న స్టాండర్డు మోటార్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసిన అవసరంపై కేంద్ర కార్మికామాత్యుడు శ్రీ మాధవన్ అన్నారు. ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకునే సమస్యపై నిన్న యీ రోజు కేంద్ర మంత్రితో టెలిఫోన్‌లో సంభాషణలు జరిపానని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ఒకటి, రెండు రోజులలో తెలుస్తుందని తెలియచేశారు

బ్రిటన్ ఆటోమోబైల్ నిపుణులు మోరే యీ రోజుమద్రాసు వచ్చారని శ్రీ మాధవన్ అన్నారు. ఫ్యాక్టరీని సందర్శించి, దానిని పునర్వ్యవస్థీకరించే విషయమై బ్రిటన్ ని

# రేడియో

ఆదివారం మే 31
శక 1892 ★ జ్యేష్ఠ - 10

## విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం, తులోదయం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని. 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ. దేశభక్తి గేయం: 7.30 అమరవాణి సంస్కృతకార్యక్రమము; 7.45 హిందీ పాఠం; 8.00హిం. వా: 8.15 అం. వా: 8.30 బొమ్మరిల్లు అచ్చివచ్చినముంబయి నాటిక; 9 00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 11.45 చిత్ర తరంగిణి; 12.30 కార్మికుల కార్యక్రమం; 1 00 హైదరాబాదు; 1.30 అం. వా: 1.40 పనిడి పంటలు; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, చిత్రసీమ; 2.15 బాలానందం; 3.00 కదంబ కార్యక్రమం; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 ఉ. వా: (హైదరాబాద్, కడప లు మాత్రమే) 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 గ్రామసీమలు; 7.00 తె. వా: 7.15 ఇంద్ర ధనుస్సు; 7.45 తరుణ భారతి; 8.15 విశ్వరమణీయం. 8 25 ఈనాటపు పాట; 8.30 మీకు కోరిన పాటలు; 8.45 హిం. వా. (కడప . విశాఖపట్టణాలకు మాత్రమే); 9.00 అం. వా: 9.15 రాగం, తానం, పల్లవి; 10 00 విజయవాడ వలె; 10.30 అం. వా 10.35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

## హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6.25 వందేమాతరం; 6.30 భక్తిరంజని; 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ; 7.30 అమరవాణి; 7.45 స్తుతిమాల; 7.55 సూక్తిముక్తావళి; 8.00 హిం. వా. 8.15 అం. వా: 8.30 ఎమ్. వి వరాహస్వామి గోలువాయ్యిం, 9.00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం. 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 రంగవల్లి; 1.30 అం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, చిత్రసీమ; 2.15 బాలానందం; 3.00 కదంబ కార్యక్రమం; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 అం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 ఉ. వా: (హైదరాబాద్, కడప లు మాత్రమే) 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 గ్రామసీమలు; 7.00 తె. వా: 7.15 ఇంద్ర ధనుస్సు; 7.45 తరుణ భారతి; 8.15 విశ్వరమణీయం. 8 25 ఈనాటపు పాట; 8.30 మీకు కోరిన పాటలు; 8.45 హిం. వా. (కడప . విశాఖపట్టణాలకు మాత్రమే); 9.00 అం. వా: 9.15 రాగం, తానం, పల్లవి; 10 00 విజయవాడ వలె; 10.30 అం. వా 10.35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

## కడప

333.3 మీ. (900 కిలో సై.)
సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు
శనివారములు మాత్రము
సా॥5.55 నుండి 11.05 వరకు

## విశాఖపట్నం

322.8 మీ. (930 కిలో సై.)
సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు.

## మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళ ధ్వని; 7.00 తె. వా: 7.15 అంబరి గీతం; 7.30 పి. లిరి; 8.00 హిం వా: 8.15 అం: వా: 8.30 అటవిడుపు; 9.15 వాద్య సంగీతం; 9.30 కళాసంగం; 10.00 హిందూతె. 10.30 ప్రసార సమాప్తి

సాయంత్రం వార్తా ప్రసారం: 6.30 కృష్ణరాయదారి: హరికథ; 7 00 తె. వా: 7.15 వంట సీమలు; 7.45 తరుణ భారతి; (హైదరాబాద్) 8.15 సత్యవతి లక్ష్మీనారాయణ వయోలిన్; 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 రాగం. తానం, పల్లవి; 10.00 భక్తిరంజని; 10.30 అం. వా: 10.35 జనగణమన - ప్రసార సమాప్తి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీశాఖ
సామిల్లు డివిజన్ రాజమండ్రి

సామిల్లు డివిజన్ కలవ వేలం నోటీసు

విడంగనల ననుసరించి రాజమండ్రి (రూరల్) దవళేశ్వరం కలవ డిపోలో పిల్యాయంచబడిన సుమారు 900 ఘ॥ మీ॥ మామిడాకు కలవ లాట్ల వారీగాను మరియు సామిల్లులో యుంచబడిన 1,000 ఘ॥ మీ॥ మామిడాకు పైజాలు, ఉదయం 8 30 గంటలకు యీ దిగువ ఉపకారిందిన్న లేదీలలో అవు రమైనచో మునటి రోజులలో జిల్లా ఫారెస్టు ఆఫీసు, సామిల్లు డివిజన్, రాజమండ్రి వారిచే గాని వారి అనుమతి పొందిన మరొకరిచేగాని వేలం వేయబడును.

2. వేలంలో పాడవలచిన వారు పాటకు పూర్వం రు. 300/- రూపాయలు కట్టవలెను ఒకలాటుకు హెచ్చు పాడువారు అయినచో మరియొక లాటు పాడవలచిన, లాటుకు రు. 300/- రూపాయలు కట్టవలెను. హెచ్చు పాటదారు ఆవేలంలోపాట ముగింపు అయిన వెంటనే రూపాయగాక పాట మొత్తంలో 1/10వ వంతు సొమ్ము చెల్లించవలెను పాట సొమ్ము రూపాయలు మిందటివో మిగిలిన సొమ్ము పాట ముగింపు అయిన వెంటనే వాయసు చేయబడును. మొత్తము పాట సొమ్ముపై నెల్సుకూర్చు వెంటనే కట్టవలెను ఇతర వివరములకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, రాజమండ్రి, సామిల్లు డివిజన్ లేక రేంజి ఆఫీసరు, ప్రభుత్వ కలవడిపో రాజమండ్రిలో గాని తెలుసుకొన్న వచ్చును

(1) గవర్నమెంటు టింబర్ డిపో. రాజమండ్రి 17.6.70

(2) గవర్నమెంట్ సామిల్లు రాజమండ్రి 1.6.70, 8.6.70 మరియు 15.6.70

(సం.) ఎమ్ ఎన్. మొహియుద్దీన్
జిల్లా అటవీ అధికారి
సామిల్లు డివిజన్. రాజమండ్రి



గుర్తుంచుకోండి. మంచి వస్తువులు, ధర ఎక్కువ.




సోల్ రిప్రజెంటేటివ్లు: ఆనంద్ ఏజెన్సీస్,
నం. 1/29 ఎట్టాలివరం, గుంటూరు-1


## టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, నూజివీడు తాలూకా, గొల్లపల్లి గ్రామ పంచాయతీకి దిగువ వస్తువులు చేయబడుటకు టెండర్లు కోరబడుచున్నవి, సీల్డు టెండర్లు దిగువ పంతకం చేసిన వారికి ది. 6-6-1970 నాటి గం 4 30 వరకు అందజేయబడవలయును మరియు అదే రోజు నగల గం. 5.00 కు టెండర్లు దిగువ పంతకం చేసిన వారిచేత గ్రామ పంచాయతీ ఆఫీసులో తెరవబడును.

| వస్తువు వివరం. | డిపాజిటు | మొత్తం. |
|---|---|---|
| 1. సీలింగు పాసు | రు. | 15-00 |
| 2. గోదగడియారము | | 10-00 |
| 3. కొయ్య బీరువాలు రెండు | | 20-00 |
| 4 కొయ్య కుర్చీ మరియు డ్రాయరు | | 10-00 |

షరా:- టెండరు డిపాజిటు ముందుగా చెల్లించ బడవలయును టెండరులో పూర్తి వివరములు యివ్వబడవలయును. పనికాలంలో వస్తువులు నష్టయి చేయబడవలయును, పంచాయతీలో సొమ్ము విలువకుట్టి చెల్లింపు చేయబడును

(సం.) సి యల్. యన్ ప్రసాద్,
స్పెషల్ ఆఫీసరు, గొల్లపల్లి పంచాయతీ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
గ్రామ పంచాయతీలు, గొల్లపల్లి గ్రూపు 25-5-70

## ఎం. బి. బి. ఎస్. 2 వ ఏడాది పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 29

ఆంధ్ర విశ్వ విద్యాలయం నిర్వహించిన ఎం. బి. బి ఎస్. రెండవ యేడాది పరీక్షలో ఈ దిగువవారు ఉత్తీర్ణులయ్యారు.

పార్టు 1

పార్శ్వకాలజీ 1111 13 14 15 16 17 19 21 22 23 24 25 26 28-ఎ 27 28 29 30 32 33 33-ఎ 34 35 36 37 38 39 40 41 42 43 44 46 48 47 48 51 52 53 54 56 57 58 59 62 64 65 66 67 68 70 71 72 73 74 75 76 78 80 81 82 83 84 85 86 306 07 08 09 10 12 13 14 15 17 19 21 నుండి 32 35 నుండి 39 41 42 43 45 46 47 49 50 51 53 55 నుండి 60 63 నుండి 74 76 77 79 82 83 84 86 87 88 89 90 92 93 94 562 63 64 65 65-ఎ 66 66-ఎ 67 68 70 71 72 74 75 76 77 78 80 82 83 84 86 87 88 89 90-ఎ 94 97 98 99 600 06 07 08 09 10 11 13 14 15 16 17 19 20 21 23 24 26 27 28 29 32 33 33ఎ

పార్టు 2

ప్రథమ శేణి. లేదు.

ద్వితీయ శ్రేణి: 1183 88 91 92 93 94 95 97 201 01 02 04 06 08 09 11 12 13 17 18 25 27 29 33 34 35 39 40 43 44 47 48 50 51 52 53 55 56 57 61 62 66 310 402 03 06 08 11 12 14 16 18 21 23 33 34 35 39 41 42 48 49 52 56 58 59 60 64 65 66 67 68 69 71 72 77 83 84 85 87 89 92 93 94 95 98 99 501 02 634 35 36 38 39 40 43 44 45 46 47 48 49 50 52 56 57 60 61 62 63 65 67 69 71 72 74 75 77 78 80 83 87 88 90 91 95 96 97 ఎ 99 701 03 05 07 08 12 15 17 18.

హారెన్సిక్, మెడిసన్: 1187 89 90 96 98 99 203 05 16 19 21 23 24 28 36 45 49 54 59 63 67 386 88 90 92 95 96 97 98 400 01 04 05 09 13 15 20 21 నుండి 30 36 37 43 44 45 46 47 50 51 53 54 55 57 61 62 73 74 75 76 78 80 86 88 90 96 97 500 03 04 05 08 07 632 33 ఎ 37 51 53 55 58 64 68 83 84 85 91 94 97 706 11 14 19 20

పాథాలజీ: 1210 37 38 42 69 70 71 72 73 74 76 నుండి 85 87 89 91 94 95 96 97 99 300 01 నుండి 04 479 508 10 16 18 20 నుండి 29 33 34 35 36 37 39 40 41 42 43 44 46 47 48 49 50 51 53 54 55 58 59 60 653 66 76 79 83 92 704 16 21 22 23 24 25 26 27 29 30 31 32 33 34 35 36 37 39 41 42 44

ఈ దిగువ నెంబర్ల అభ్యర్థులు పరీక్షాలు తరువాత ప్రకటింపబడుతాయి.

1160-ఎ 63-ఎ 1226 58 65 92-ఎ 1378

భారత్ - సోవియట్లమధ్య

# పెక్కు విషయాలపై ఏకాభిప్రాయం

## గ్రోమికోతో కౌల్ చర్చలు

మాస్కో, మే 29

భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి ఎన్. కౌల్ సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికోతో చర్చల సందర్భంగా ఇండో చైనాతో సహా పెక్కు విషయాలపై ఏకీభావం, అభిప్రాయ సారూప్యతలు ప్రకటితమైనాయి.

ఈచర్చలు విన్నదాదాపు గంటంబావుసేపు జరిగాయి. ప్రధానంగా ఇండో-చైనాపై వారు చర్చించారని తెలియవచ్చింది.

చర్చలలో పెక్కు ముఖ్య విషయాలపై అభిప్రాయ సారూప్యత ఇతర విషయాలపై ఏకాభిప్రాయ ప్రకటన జరిగిందని సమావేశ నంతరం ఒక అధికార ప్రతినిధి చెప్పాడు.

భారత అధికార ప్రతినిధివర్గం, సోవియట్ విదేశ సంబంధాల సంస్థల అధినేత వినాపోవ్‌తోనుకూడా కలుసుకొని చర్చించింది.

శాంతియుత ప్రయోజనాలకై అణుశక్తి వినియోగానికి అధినేతకమిటీలోనూ పెట్టా న్యాంట్‌తో కూడా భారత ప్రతినిధివర్గం మొన్న చర్చలు జరిపింది

## తూర్పు జర్మనీ విదేశాంగ మంత్రి భేటీ

ఆ సమయంలో సోవియట్ పర్యటనలో ఉన్న తూర్పు జర్మనీ విదేశాంగ మంత్రి కీస్వెటర్‌కు జెట్లీ, భారత విదేశాంగశాఖ కార్యదర్శిని మొన్న కలుసుకున్నారు. భారత తూర్పు జర్మనీ సంబంధాలను గూర్చి వారు తమ చర్చలలో సమీక్షించారు

ఇలా ఉండగా, భారత విదేశాంగశాఖ అధికారులు సోవియట్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. భారత్ ఇచ్చిన పొడుగు దేరాలతో సంబంధాలతోపాటు, అన్ని అంశాలను గూర్చి విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలియవచ్చింది సంప్రదింపులు నిన్నటితో ముగుస్తాయని ముందు అనుకున్నారు గాని నేటికి కూడా కొనసాగించారు.

## సోయుజ్ ప్రయోగం

మాస్కో, మే 28

కి రోజులు క్రితం, అంతరిక్షంలోకి ప్రయోగించిన 'కాస్మాస్ కక్ష్య ఉపగ్రహాన్ని సోవియట్ యూనియన్ విజయవంతంగా నేడు భూమిపైకి దించింది

సోయుజ్ సమూహాన్ని చేర్చిన ఈ ఉపగ్రహం సోవియట్ భూభాగంలో దిగి దని పట్టిన జర్మనీ అంతరిక్ష పరిశోధకులు అంటున్నారు.

# భారత భాషలమధ్య అనుసంధానం

## అవసరమని కేంద్ర విద్యామంత్రి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 28

భారతీయ భాషలలో ఒకదానికి ఒకదానికి మధ్య అనుసంధానం కల్గించేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్ర విద్యామంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు నేడు విజ్ఞప్తి చేశారు.

పంజాబ్ సాహిత్యపరిషత్ ఆయన ప్రారంభోత్సవం గావిస్తూ, ఏ భాషకైనా ప్రధాన ఆశయం విజ్ఞానం అవధులు పరిస్తరించడమే. ఈ ఆశయాన్ని దెబ్బతీసేందుకు రాజకీయాలను తేకూడదు అని ఆయన అన్నారు.

ప్రాంతీయ భాషలో విద్యాబోధన చేయటం మంచిదేనని ఆయన అన్నారు.

పంజాబీ భాష ఇతర భాషా పదాలను స్వీకరించడానికి సుముఖతను వ్యక్తపర్చటం హర్షణీయమని ఆయన అన్నారు. ఇది జీవ భాష లక్షణం అని పేర్కొన్నారు

పాటియాలాలోని పంజాబీ విశ్వవిద్యాలయం, పంజాబ్ ప్రభుత్వ భాషాశాఖలు ప్రచురించిన పుస్తకాల ప్రదర్శనను కూడా ఆయన ప్రారంభించారు.

పంజాబ్ ప్రభుత్వ భాషాశాఖ డైరెక్టర్ శ్రీ లాల్‌సింగ్ మంత్రికి స్వాగతంచెప్తూ పంజాబీ భాషాశాఖ ఇప్పటికి 45 పదకోశాలను 31 ప్రాచీన గ్రంథాల పునర్ముద్రణను, 28 వాల్యూమ్‌ల జానపద సాహిత్యం బాల సాహిత్య గ్రంథాలను, భారతీయ భాషల సాహితీ చరిత్రపై 9 గ్రంథాలను ప్రచురించిందని తెలిపారు.

## న్యూయార్క్‌లో సుహార్తో

న్యూఢిల్లీ, మే 28

ఆగ్నేయాసియా సమస్యలపై అమెరికా అధ్యక్షుడితో చర్చలు జరపేందుకు ఇండోనేషియా అధ్యక్షుడు సుహార్తో నేడు న్యూయార్క్ చేరుకున్నారు

ఐ రా సం. కార్యదర్శి ఉథాంట్‌ను అమెరికా అధ్యక్షుడు నిక్సన్ సుహార్తో కలుసుకుంటారు.

## త్రిచూర్‌లో భారీ వర్షాలు

పిడుగుపాటువలన ముగ్గురు మృతి

కొచ్చిన్, మే 28

ఈశాన్య ఋతుపవనాలవల్ల కేరళలో వర్షం విపరీతంగా కురుస్తూంది

ఇందువల్ల రవాణా, కమ్యూనికేషన్లు, విద్యుత్సరఫరాకి అంతరాయం కలిగి, సాధారణ జీవితంలో, ఆఫీసుల్లో పని నిలిచిపోతూంది.

నేడు త్రిచూర్ దగ్గిరలో పిడుగుపాటు వలన ముగ్గురు మరణించారని తెలుస్తూంది.

ఈ పట్టణ త్రిచూర్‌కు 10 మైళ్ళ దూరాన ఒక ఇంజినీరింగ్ ఫ్యాక్టరీలో సంభవించింది. మరణించిన వారిలో ఇద్దరు స్త్రీ కార్మికులు ఒక పురుషుడు ఉన్నారు. సుమారు 40 మంది గాయపడ్డారు ఈ దుర్ఘటన సంభవించిన వ్యక్తి అక్కడున్న వారికి 'ప్రమాదం మైన ఉడుము శబ్దం వినిపించింది. క్షణంలో ఫ్యాక్టరీ నాశనమయింది' అని అన్నాడు.

మూడవ రోజూకూడా సముద్రపు పోటు కొనసాగింది. అనేకమంది పొలాల్లు నిర్వాసితులయ్యారు ఎందరిని కొట్టుకెళ్లు వేళ్ళతో సహా పెల్లగించబడ్డాయి.

భారీవర్షాలు, త్రిచూర్ పట్టణంలోకి నీటిని నీటితో నింపేశాయి. అనేక చెట్లు కూలిపోయాయి

సముద్రం కల్లోలిత మయిందనీ కొచ్చిన్ సరిహద్దు ప్రాంతాల్లో మరో 24 గంటలవరకు యిలాగే వుంటుందని వాతావరణాధికారులు తెలిపారు.

## మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ పాఠశాలలు

భోపాల్, మే 29

మధ్యప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాలలో హయ్యర్ సెకండరీ పాఠశాలల్లో మామూలు పాఠశాలలను వ్యవసాయ పాఠశాలలుగా మార్చివేస్తాం ఇవి ఈ రాబోయే విద్యా సంవత్సరం నుండే అమలు జరుగుతుంది.

ఈ విషయాన్ని మధ్యప్రదేశ్ విద్యామంత్రి శ్రీ జె. ఎన్. అవాస్తి నేడు తెలిపారు. విద్యానంతరం విద్యార్థులు స్వయం జీవనం సాధించేందుకు వీలుగా గ్రామీణ ప్రాంతాలలో సాంకేతిక విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాని ఆయన చెప్పారు.

పాఠశాలలను వ్యవసాయ పాఠశాలలుగా మార్చడంవల్ల, వ్యవసాయాభివృద్ధికే గాక ఉత్పత్తి పెరుగుదలకు కూడా తోడ్పడుతుందని ఆయన చెప్పారు.

## 1800 శత్రుసైనికుల వధ

మే 15 వ తేదీకి ఆరుమాసాల వారం రోజులలో 700 మంది అమెరికన్లతోసహా 1300 శత్రు సైనికులను కాంబోడియా విముక్తి దళాలు తంపినట్లు ఉత్తరవియత్నాం వార్తాసంస్థ తెలిపింది

150 సైనిక శకటాలు, (100 టాంకులతోసహా) 17 విమానాలను గెరిల్లాలు ధ్వంసం చేశారు.

కాంబోడియాలో సైనిక చర్యలు ప్రారంభం అయిన తర్వాత 210 మంది అమెరికన్లు మృతిచెందారని, 833 మంది గాయపడ్డారని సైగాన్‌లోని అమెరికా సైనిక కార్యాలయం ప్రకటించింది, దక్షిణ వీత్నాం సైనికులు ఎంతమంది మరణించింది తెలియలేదు.

## అమెరికాపై విమర్శ

కాంబోడియాను నిరవధికంగా ఆక్రమించుకు కూర్చోటానికి వాషింగ్టన్ పాలకులు యత్నిస్తున్నారని, ఉత్తర వీత్నాం, దక్షిణ వీత్నాం విప్లవ ప్రభుత్వాలు నేడు విమర్శించాయి.

కాంబోడియా, వీత్నాంలలో తిష్టవేసి కూర్చోవాలనే నిక్సన్ అభిమతమని విమర్శించారు.

## నాంఫెన్‌కు థాయిలాండ్ సైన్యాలు

బాంకాక్, మే 28

నాంఫెన్ రక్షణకోసం కాంబోడియా సైనిక ప్రభుత్వానికి సాయంగా ఒక డివిజన్ సైన్యాన్ని పంపే విషయమై థాయిలాండ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, థాయిలాండ్ డిప్యూటీ ప్రధాని నేడిక్కడ చెప్పారు.

సైనిక సహాయం కోసం లాన్‌నాల్ థాయిలాండ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారని ఈయన తెలిపారు

థాయిలాండ్‌కి కమ్యూనిస్టు గెరిల్లాల ప్రమాదం వున్న దృష్ట్యా, కాంబోడియా విజ్ఞప్తిని జాగ్రత్తగా పరిశీలించవలసి వుందని అన్నారు. విమాన దళాలను సాయంగా పంపాలన్న అభ్యర్థనను అక్కడికక్కడే థాయిలాండ్ డిప్యూటీ ప్రధాని తిరస్కరించారు.

సైనికులకు కావలసిన సాదరక్షలు, దోమతెరలు యివ్వటానికి థాయిలాండ్ అంగీకరించింది అయుధాలు, మందుగుండు మాత్రం సప్లయి చేయలేమని థాయిలాండ్ మంత్రి అన్నారు.

## దక్షిణకొరియా నుంచి అమెరికా సైన్యాల ఉపసంహరణ?

దక్షిణ కొరియాలోని 64 వేల మంది అమెరికా సైనికులలో అక్కడి నుంచి తిరిగి ఉపసంహరించే విషయాన్ని అమెరికా సైనికాధికారులు పరిశీలిస్తున్నారని సియోల్‌లోని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు

## పాక్ సమాచారశాఖ అధికారి తొలగింపు

రావల్పిండి, మే 29

పాక్ సమాచారశాఖ ఉన్నతాధికారులలో ఒకరైన శ్రీ ఎ. గుహర్‌ను ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ నేడు తొలగించారు.

అయూబ్ పాలనలో ఈయన సమాచార శాఖ పనిచేశారు. అయూబ్ విధానాలతోపాటు యాహ్యాఖాన్ అధికారంలోకి వచ్చింది మొదలు చాలా కాలం అధికారులను మార్చి వేస్తూ గుహర్‌ను క్రింది ఉద్యోగానికి పంపటంతోపాటు, ఆ పి సి ఎ, అవకతవకలను పార్లమెంటుకు సమర్పించనందుకు సస్పెండుచేసి అయనపై దర్యాప్తు జరుపుతున్నారు.

## ఉపాధ్యాయుల ఉద్యోగవిరమణ వయస్సు 360 మందికి సుప్రీంకోర్టు స్టే ఉత్తర్వు

ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు 55 సంవత్సరములకు తగ్గించే ప్రభుత్వ ఉత్తర్వును సవాలుచేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్టర్డు) సమర్పించిన 2 వ బ్యాచి 360 మంది సుప్రీంకోర్టులో రిట్ దాఖలుచేశారు, రిట్ నెం. 244/70. స్టే పిటిషన్ నెం. 2695/70, ది 26-5-70 గల ఉత్తర్వులో స్టే మంజూరైంది.

మూడవ బ్యాచి రిట్ జూన్‌నెల 25 నాటికి వేయాలని నిర్ణయించాము. ఇప్పటికే రిలీవుఅయిన ఎలిమెంటరీ, సెకండరీ ఉపాధ్యాయులు, ఉద్యోగంలో కంటిన్యూ అవుతున్న వారు తమ సర్వీసు వివరాలను, కోర్టు ఖర్చులను జూన్ 15 లోగా శ్రీ వి. వి. రాఘవయ్య, ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్టర్డు) 28-6-6 అరండల్‌పేట, విజయవాడ-2. చిరునామాకు అందజేయవలసిందిగా ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ బి. వి. సుబ్బయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.


లక్షలాది జనులు ఎన్నుకొన్నది - ఎక్కువ ప్రకాశమునకును - శబ్దతరంగమునకును ఎక్కువ మన్నిక గలవి

ఎవర్ బ్రైట్ - డ్రై బ్యాటరీలు

ప్రకటన

మద్రాసు-17 త్యాగరాయనగరు
మెసర్సు రమేష్ ఎంటర్‌ప్రైసెస్ వారు
మెసర్సు సౌందర్యా ఏజెన్సీస్
జెనరల్ మర్చెంట్సు
11/80, దర్గా బజారు ప్రొద్దుటూరు వారిని
మా ఏరియా డిస్ట్రిబ్యూటర్లుగా కడప, కర్నూలు, అనంతపూరు జిల్లాలకి నియమించినామని ప్రకటించుటకు సంతసించు చున్నాము

పై జిల్లాలలో స్టాకిస్టులకు - డీలర్ సిపలకు మా డిస్ట్రిబ్యూటర్లు అయిన M/S సౌందర్యా ఏజెన్సీస్ వారితో సంప్రతించండి.

Manufacturers : EVERBRITE INDUSTRIES : PONDICHERRY


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, అటవీశాఖ

## టెండరు నోటిఫికేషను

కాకినాడ డివిజను రంపచోడవరం ఫారెస్టు రేంజిలో యీ దిగువ సుదహరించిన ఫారెస్టు కూపులనుండి రాజమండ్రి గవర్నమెంటు సామిల్లు కలవ రవాణా చేయుటకు ఆయా కూపులకు ఎదురుగా సుదహరించబడిన పనులు చేయుటకుగాను, సీలువేయబడిన టెండర్లు కాకినాడ జిల్లాఫారెస్టు ఆఫీసుకు 10.6.70 తేదీ మధ్యాహ్నం 1.00 గంటకు చేరవలయును.

షెడ్యూలు

| కూపు వివరము | ట్రాన్సుపోర్టు చేయవలసిన టింబరు | ట్రాన్సుపోర్టు చేయుటకు అనుమతింపబడినకాల పరిమితి | సరాసరి దూరము | చేయవలసిన పని |
|---|---|---|---|---|
| రంపచోడవరం ఫారెస్టు రేంజి | | | | |
| 1. కడమూరు 100 కూపు నెం. II ఎకరములు | 15,000 Cft | అగ్రిమెంటు జరిగిన తేదీ నుండి 31-12-1970 | 64 మైళ్ళు | ఫెల్లింగ్, కన్వర్షను డీబార్కింగ్, బ్రాండింగు డిజిటా నంబరింగున్ను కొట్టబడియున్న కలవ రవాణా చేయుటకు మాత్రమే అనగా డ్రేగింగు, రాడింగు గారిద్వారా ట్రాన్స్‌పోర్టు అనేలోడింగు. |
| 2. కొండాడ కూపు నెం II 100 ఎకరములు | 5,400 .. | .. | .. | .. |
| 3. కామూరు Tcwc II 100 ఎకరములు | 6 000 .. | .. | .. | .. |
| 4 బురదమామిడి కూపు నెం. II-100 ఎకరములు. | 11 000 .. | .. | .. | .. |
| 5. ఆకూరు కూపు నెం II 100 ఎకరములు. | 7,000 .. | .. | .. | .. |
| 6. ముంజనూమిడి వలస కూపు నెం. II 50 ఎకరములు | 7 000 .. | .. | .. | .. |

షరా:- 1. పై సుదహరించిన కలవ సరిమాణము అంతరాన్ని వేసినవి మాత్రమే.

2. పై సుదహరించిన కలవకు మించి కూపులు కలవ వున్నయెడల సదరు ఎక్కువ వున్న కలవను ఆ కూపుకు యివ్వబడిన కాలపరిమితిలోగా రవాణా చేయవలయును.

3. పై సుదహరించిన కలవకు తక్కువ కలవ కూపులోపున్న సుదరు డిపాడుమోటు ఎట్టి భాధ్యత వహించదు.

వివరములు మరియు టెండరు ఫారములు కాకినాడ జిల్లా అటవీశాఖాధికారి కార్యాలయమునుండి ప్రతిపక్క కూపుకు ఒక రూపాయి చొప్పున కాదు (ఫారెస్టు రెవిన్యూ-కాకినాడ పార్టు డివిజను) రాబడి పద్దు వ్యక్తిగతముగానైనా మూలకముగానైనా పొందవచ్చును టెండరు ఫారములు ది 7-6 70 తేదీ తర్వాత అమ్మబడవు.

(సం.) ఎ. వి. ఆర్. జి. కృష్ణమూర్తి
జిల్లాఅటవీశాఖాధికారి.
కాకినాడ, 18 5.70

విశాలాంధ్ర పత్రికా సంస్థ, తెలుగు వారపత్రిక, ఆంధ్ర పత్రిక, ఎడిటర్ [illegible] ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర అధ్యక్షులు విజయవాడ-4